పెట్టుబడుల సదస్సుకు సర్వం సిద్ధం



పెట్టుబడుల సదస్సు నిర్వహించే ప్రధాన వేదిక

- నేడు, రేపు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహణ
- నగరానికి చేరుకున్న ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు
- సదస్సు ప్రారంభం ముందు రోజే 35 ఒప్పందాలు... రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు



బి టు బి మీటింగ్ హాల్

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):


సీఐఐతో కలిసి ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు శుక్ర, శనివారాలు జరగనున్నది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొనేందుకు దేశ, విదేశాల ప్రతినిధులు గురువారమే నగరానికి చేరుకున్నారు. నగరంలో ... మిగతా 6వ పేజీలో

అంచనాలకు మించి పెట్టుబడులు

మారనున్న విశాఖ రూపురేఖలు

గూగుల్‌తో పాటు మరో డేటా సెంటర్ ఏర్పాటు

- అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతులు పెంచుకోవాలి
- జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించుకుని శరవేగంగా అమలుచేయాలి
- పెట్టుబడులు వస్తున్నందున విశాఖ ఎకనామిక్ జోన్ ఇటు శ్రీకాకుళం నుంచి అటు కోనసీమ వరకూ విస్తరణ
- యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు
- అనకాపల్లి నుంచి విజయనగరం మీదుగా శ్రీకాకుళం వరకూ రింగ్ రోడ్డు ప్రతిపాదన
- చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలు
- ప్రజలకు ప్రతి విషయం వివరించండి... మీ కెరీర్‌లో ల్యాండ్‌మార్క్‌గా నిలవబోతుంది
- విశాఖ ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రితో తైవాన్‌కు చెందిన కంపెనీల ప్రతినిధులు

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):

"అంచనాలకు మించి విశాఖపట్నానికి పెట్టుబడులు వస్తున్నాయి...ఇంత భారీ స్పందన వస్తుందని ఊహించలేదు. గూగుల్ డేటా సెంటర్‌తోపాటు వన్ గిగావాట్ సామర్థ్యంలో మరో పెద్ద సంస్థ విశాఖలో డేటా సెంటర్ నెలకొల్పబోతోంది. వాటికి అనుబంధంగా మరికొన్ని పరిశ్రమలు వస్తుండడంతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయి"...అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు.

గురువారం ఉదయం పోర్టు అతిథిగృహం ఆవరణలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో ఆయన ముచ్చటించారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్రంలో గేమ్ ఛేంజర్‌గా పేర్కొన్నారు. ప్రధానంగా అభివృద్ధిపరంగా విశాఖ మౌలిక స్వరూపం మారుతుందన్నారు. గూగుల్ తరహాలో మరో పెద్ద కంపెనీ ఒక గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుచేయబోతోందన్నారు. దీనిపై ఈ రోజు (గురువారం సాయంత్రం) ప్రకటన వెలువడనున్నదన్నారు. వీటితోపాటు మరికొన్ని కంపెనీలు విశాఖకు రానుండడంతో మౌలిక వసతులు పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా నగరం, పరిసరాల్లో వసతుల కల్పన దిశగా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించుకుని శరవేగంగా అమలు చేయాలన్నారు. కంపెనీల రాకతో ఉత్తరాంధ్రలో యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. భారీ పెట్టుబడులతో ... మిగతా 6వ పేజీలో

రీజియన్ అభివృద్ధికి న్యూ విజన్

- 2047 నాటికి 750 నుంచి 800 బిలియన్ డాలర్ల ఆదాయం లక్ష్యం
- ఏడు గ్రోత్ డ్రైవర్ల ఎంపిక

విశాఖ ఎకనామిక్ రీజియన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ముచ్చటిస్తున్న యూరోపియన్ ప్రతినిధులు

సరికొత్త విజన్, యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, భారీ పరిశ్రమల ఏర్పాటు, పరుగులు పెట్టనున్న అభివృద్ధి... ఇదీ విశాఖ ఎకనామిక్ రీజియన్ డాక్యుమెంట్ ధ్యేయం. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు విస్తరించిన ఈ రీజియన్‌కు సంబంధించిన డాక్యుమెంట్‌ను గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నీతి ఆయోగ్ చైర్మన్ బీవీఆర్ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్‌లో పలు విషయాలపై సీఎంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వివరించారు.

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలతో ఏర్పాటుకానున్న రీజియన్‌కు సంబంధించి 2024లో ఆదాయం 52 బిలియన్ డాలర్లు కాగా 2032కల్లా 125 నుంచి 135 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా నిర్ణయించారు. అదే 2047 నాటికి 750 నుంచి 800 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని నిర్దేశించారు. ప్రస్తుతం రాష్ట్ర జనాభా 5.3 కోట్లు కాగా అందులో ఎకనామిక్ రీజియన్ జనాభా 31 శాతం, విస్తీర్ణంలో 23 శాతం, జీడీపీలో 30 శాతం ఉంది. రాష్ట్ర తలసరి ఆదాయం 3,230 డాలర్లు కాగా ఈ రీజియన్ పరిధిలో 3,170 డాలర్లు ఉంది. అయితే ... మిగతా 6వ పేజీలో

సదస్సుకు మూడంచెల భద్రత



ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా. చిత్రంలో సీపీ శంఖబ్రతబాగ్చి ఉన్నారు.

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):

- ఎనిమిది మంది ఐపీఎస్‌ల పర్యవేక్షణలో 2,300 మందితో బందోబస్తు
- కీలక ప్రాంతాల్లో పికెట్ల ఏర్పాటు
- ప్రాంగణంలో కమాండ్ కంట్రోల్‌రూమ్ పరిశీలించిన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఐఐ సదస్సుకు మూడు అంచెల్లో పటిష్ఠ భద్రతను ఏర్పాటుచేశారు. మద్దిలపాలెం కూడలితోపాటు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్, ఎస్పీ బంగ్లా జంక్షన్ వద్ద పోలీసు పికెట్‌లు ఏర్పాటుచేసి, సదస్సు జరిగే ఏయూ మైదానం వైపు కేవలం పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తున్నారు. సదస్సు ప్రాంగణంలోకి ప్రవేశించే రెండు మార్గాల వద్ద పోలీసు బందోబస్తు ఉంటుంది. ప్రతినిధులు, అధికారులతోపాటు పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. దీనికి సంబంధించిన ఐదుచోట్ల ఐపీఎస్ అధికారులు బందోబస్తు ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తారు. ప్రాంగణం లోపల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ముగ్గురు ఐపీఎస్ ... మిగతా 6వ పేజీలో

నేడు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ రాక



విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం నగరానికి రానున్నారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి ఉదయం 8.30 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి వస్తారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం 8.55 గంటలకు 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ప్రారంభించి ప్రసంగిస్తారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి ఉద యం 11.15 గంటలకు బయలుదేరి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని విమానంలో ఢిల్లీ వెళతారు.

నగరానికి గవర్నర్ నజీర్



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):

పెట్టుబడిదారుల సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గురువారం రాత్రి నగరానికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో ఆయనకు కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు స్వాగతం పలికారు. గవర్నర్ రాత్రి రాడిసిన్ బ్లూహోటల్‌లో బసచేస్తారు. శుక్రవారం జరగనున్న భాగస్వామ్య సదస్సులో పాల్గొని, తిరిగి సాయంత్రం విజయవాడ వెళతారు.

భవిష్యత్తు సిటీగా విశాఖ

ప్రపంచ స్థాయి ఐటీ సంస్థలు రాక

- యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కష్టపడుతున్నాం
- నమో అంటే నాయుడు, మోదీ
- అన్ని రంగాల్లో అగ్రస్థానంలో రాష్ట్రం
- ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్



వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేశ్

ఎండాడ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రానికి విశాఖపట్నం భవిష్యత్తు సిటీగా మారబోతుందని ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ కల్పన కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ప్రముఖ ఐటీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎండాడలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ (డబ్ల్యూటీసీ) నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. తాను రెండోసారి ఐటీ శాఖా మంత్రిగా ప్రమాణం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఐటీ సెక్టార్ దూసుకుపోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు. విశాఖలో త్వరలో 30 వేల ఉద్యోగాలు వస్తున్నాయని, గూగుల్ సంస్థను ఇక్కడికి తీసుకువచ్చేందుకు ... మిగతా 6వ పేజీలో

21న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

- 90 అంశాలతో సిద్ధమైన అజెండా

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ సర్వసభ్య సమావేశం ఈనెల 21న నిర్వహించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు నిర్ణయించారు. కౌన్సిల్ సమావేశంలో చర్చించేందుకు 90 అంశాలతో అజెండాను తయారుచేసి, సభ్యులకు పంపిణీ చేశారు. గత సమావేశం ఆగస్టు 22న జరిగిన విషయం తెలిసిందే. మూడు నెలల్లోగా తప్పనిసరిగా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలనే నిబంధనతో ఈనెల 21న ఏర్పాటుచేశారు. పెందుర్తి సమీపంలోని వెంకటాద్రి కొండపై దేవదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయం ప్రహరీ నిర్మాణానికి రూ.రెండు కోట్లు వెచ్చించేందుకు కౌన్సిల్ ఆమోదానికి ప్రతిపాదించడంపై కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఆలయానికి జీవీఎంసీ నిధులు వెచ్చించాల్సిన అవసరమేమిటని ప్రశ్నిస్తున్నారు.

నేటి నుంచి ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్లు

ద్వారకా బస్‌స్టేషన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో శుక్రవారం నుంచి ట్రావెల్ యాజ్ యూ లైక్ టికెట్లు జారీ కానున్నాయి. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను టికెట్ ఇష్యూయింగ్ మెషీన్స్ (టిమ్స్)లో అప్‌లోడ్ చేశారు. కేవలం రూ.100 టికెట్‌ను తీసుకొని సిటీ ఆర్డినరీ, మెట్రో సర్వీసుల్లో 24 గంటలపాటు ప్రయాణించవచ్చు. ఆ బస్సుల్లో మాత్రమే ఈ టికెట్లు జారీచేస్తారు.

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన



సింహాచలం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వరాహ లక్ష్మీనారసింహునికి ఆర్జిత సేవల్లో భాగంగా స్వర్ణ పుష్పార్చన గురువారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి పసిడి సంపెంగలను తీసి భక్తులతో స్పృశింపజేసి బేడామండప ప్రదక్షిణ జరిపారు. భక్తుల గోత్ర నామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు.అనంతరం నారసింహ అష్టోత్తర శత నామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒక్కొక్క పసిడి సంపెంగతో పూజ చేశారు. మంత్రపుష్పం, కర్పూరనీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.తరువాత అదే వేదికపై స్వామివారికి ఆర్జిత నిత్య కల్యాణం నిర్వహించారు.

నేటి నుంచి సదరం స్లాట్స్ బుకింగ్

భీమునిపట్నం (రూరల్), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 16 సచివాలయాలతో పాటు జోనల్ కార్యాలయం పరిధిలోని 15 సచివాలయాల్లోనూ శుక్రవారం నుంచి సదరం స్లాట్స్ కేటాయించనున్నారు. వైద్య పరీక్షల ద్వారా సర్టిఫికెట్లు పొందాలనుకునే వారు సమీపంలోని సచివాలయాలను సంప్రతించి స్లాట్స్ బుక్ చేసుకోవాల్సి ఉంది. స్లాట్స్‌లో వైద్య పరీక్షలు చేసే ఆస్పత్రి, తేదీని నిర్ణయిస్తారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

పద్మనాభం రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభం శాఖా గ్రంథాలయంలో శుక్రవారం నుంచి వారోత్సవాలు నిర్వహించనున్నట్టు గ్రంథాలయాధికారి అప్పారావు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 14న ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళి, 17న కవి సమ్మేళనం, 18న వ్యాసరచన, క్విజ్ పోటీలు, 19న ముగ్గుల పోటీ, 20న వారోత్సవాల ముగింపు సభ, విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటాయన్నారు.

సింహాచలం : ఈనెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు జరగనున్నట్టు అడివివరం శాఖా గ్రంథాలయాధికారి ఎన్వీ నరసింహం తెలిపారు. 14న చిత్రలేఖన పోటీలు, 15న విజిలెన్స్ వారోత్సవాల నేపథ్యంలో హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీ, 16న పుస్తక ప్రదర్శన, 17న యువజన సదస్సు, 18న సాహిత్య సదస్సు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించనున్నట్టు తెలిపారు. 20న ముగింపు సభలో విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

భీమునిపట్నం : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం నుంచి వారోత్సవాలు నిర్వహించనున్నట్టు లైబ్రేరియన్ మహేశ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ ఈ వేడుకలను ప్రారంభిస్తారన్నారు. 15న పుస్తక ప్రదర్శన, 16న సాహిత్య సమావేశం, 17న వ్యాసరచన పోటీలు, 18న చిత్రలేఖనం, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు సభ ఉంటాయని చెప్పారు.

అదృశ్యమైన వ్యక్తి.. శవమై తేలాడు


రాజమోహన్ (ఫైల్)

భీమునిపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని నల్లివీధిలో నివాసం ఉంటున్న టైలర్ కొయ్య రాజమోహన్ (65) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గురువారం ఉదయం తిమ్మాపురం తీరంలో మృతదేహం ఉండడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని స్థానిక సీహెచ్‌సీకి తరలించి, మార్చురీలో భద్రపరిచారు. రాజమోహన్ భార్య, పిల్లలు, బంధువులకు మృతదేహాన్ని చూపించడంతో వారు గుర్తించారు. కాగా రాజమోహన్ సోమవారం ఉదయం తన గదిలోకి వెళ్లి పడుకుంటానని చెప్పాడు. కొంత సమయం తర్వాత కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లి చూడగా లేరు. బయటకు వెళ్లారేమోనని భావించారు. రెండు రోజులైనా కనిపించకపోవడంతో అతని భార్య లలిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయి, వచ్చేస్తుంటారని, కొన్నేళ్ల క్రితం తమ కుమార్తెకు రోడ్డు ప్రమాదం జరిగిందని నాటి నుంచి మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనేపథ్యంలో తిమ్మాపురం తీరంలో శవమై కనిపించడంతో అనుమానాలు తలెత్తుతున్నాయి.

పాఠశాలలో వసతి కొరతతో ఇబ్బందులు

భీమునిపట్నం (రూరల్), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసతి కొరత వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాడు-నేడు పథకం నిధులతో కొత్త భవనం నిర్మించినప్పటికీ ప్రారంభించలేదు. పాఠశాలలో మొత్తం 301 మంది విద్యార్థులు చదువుతుండగా 16 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. 12 తరగతి గదులు ఉండగా ఒకటి పూర్తిగా శిథిలం కావడంతో వినియోగించడం లేదు. మిగిలిన వాటిలో ఒకటి ఫిజికల్ డైరెక్టర్, మరొకటి స్టాఫ్ రూమ్, హెచ్ఎం రూమ్‌గా వినియోగిస్తున్నారు. మిగిలిన తొమ్మిది గదుల్లో పది సెక్షన్‌లు నిర్వహిస్తున్నారు. వసతి కొరత దృష్ట్యా గతంలో నాడు-నేడు పథకం నిధులతో భవనం నిర్మించారు. నిర్మాణం పూర్తయినా రంగులు వేయలేదు. ఇందులో తరగతులు నిర్వహించడానికి అవకాశం ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల మధ్య అభిప్రాయ బేధాల వల్ల ఖాళీగా విడిచిపెట్టారు. అంతేకాదు భవన నిర్మాణంలో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఇమంది రమేశ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా పాత హెచ్ఎం తనకు రికార్డులు అప్పగించలేదని, అందువల్ల కొత్త నిర్మాణం గురించి తనకు తెలియదన్నారు.

అంచనాలకు మించి పెట్టుబడులు

... 5వ పేజీ తరువాయి

కంపెనీలు వస్తున్నందున విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిని ఇటు శ్రీకాకుళం, అటు కోనసీమ వరకూ విస్తరిస్తున్నామన్నారు. ఈ రీజియన్ ఆర్థికంగా పురోగతి సాధించే క్రమంలో వసతులు అంతేస్థాయిలో పెంచుకోవాలన్నారు. రీజియన్ అభివృద్ధిలో భాగంగా అనకాపల్లి జిల్లా నుంచి విజయనగరం మీదుగా శ్రీకాకుళం జిల్లా వరకై అవుటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించామని, దీనిపై మరింత సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. అవుటర్ రింగ్‌రోడ్డులో భాగంగా చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. మాడుగుల, చోడవరం ప్రాంతంలో ఒక సెజ్ ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రతిపాదించామన్నారు. పారిశ్రామికంగా ఆ రెండు అసెంబ్లీ సెగ్మెంట్‌లు అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. విశాఖ, పరిసరాల్లో అనేక పరిశ్రమలు రానుండడంతో పెద్దఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని, తద్వారా ఆర్థిక వృద్ధిరేటు పెరుగుతుందన్నారు. ఈ విషయాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులపై ఉందని చంద్రబాబునాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్న వేళ..ప్రజలకు ప్రతి విషయం చెప్పాలని, అప్పుడు మీ కెరీర్‌లో ఇదో ల్యాండ్‌మార్క్ అవుతుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు చెప్పడం ద్వారా వారితో అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమైన వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, కోండ్రు మురళి, కలెక్టర్ హరేంధిరప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.ప్రణవ్‌గోపాల్, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, తదితరులు ఉన్నారు.


విద్యుత్ వెలుగులతో ధగధగలాడుతున్న తొట్లకొండ బీచ్


సెంట్రల్ మీడియన్‌లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు

సుందరంగా బీచ్ రోడ్డు

రూ. 78 లక్షలతో అభివృద్ధి పనులు


డివైడర్ల మధ్యలో ఆకర్షణీయమైన పూల మొక్కలు

భీమునిపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరంలో శుక్ర, శనివారం జరిగే సీఐఐ సదస్సులకు దేశ, విదేశీ ప్రతినిధులు రానుండడంతో బీచ్ రోడ్డును సుందరంగా ముస్తాబు చేశారు. సదస్సుకు వచ్చిన ప్రతినిధులు తొట్లకొండ - తిమ్మాపురంలో పర్యటించనుండడంతో ఈ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దారు. తిమ్మాపురం జంక్షన్ నుంచి తొట్లకొండ జంక్షన్ వరకూ సెంట్రల్ మీడియన్‌కు ఇరువైపులా ఉన్న ఐరన్ గ్రిల్స్‌కు రంగులు వేశారు. వాటి మధ్యలో అందమైన మొక్కలు నాటారు. అలాగే జీవీఎంసీ భీమిలి జోన్ ఇన్‌చార్జి డీఈ సురేశ్ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా మార్జిన్ స్టోన్స్ ఏర్పాటు చేశారు. సెంట్రల్ లైటింగ్ పూర్తిస్థాయిలో వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకున్నారు.నగరపాలెం జంక్షన్‌లో ట్రాఫిక్ ఐలాండ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బీచ్ రోడ్డులో సుందరీకరణ పనులకు సుమారు రూ. 78.3 లక్షల జీవీఎంసీ నిధులు వ్యయం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపండి

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- 9 వార్డుల తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ప్రమాణ స్వీకారం


నూతన కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సింహాచలం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చూపాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సింహాచలంలో తొమ్మిది వార్డుల తెలుగుదేశం పార్టీ బూత్, క్లస్టర్, నూతన కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా తనను రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన విధంగానే వచ్చే ఏడాది జరిగే జీవీఎంసీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, అధిష్ఠానం నిర్ణయం అందరికీ శిరోధార్యమన్నారు. నూతన కమిటీల్లో అభిప్రాయ బేధాలుంటే స్వయంగా మాట్లాడుతానని, క్రమశిక్షణ గీత దాటితే కఠిన నిర్ణయాలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించేవారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. మంత్రి లోకేశ్ ఆలోచనల మేరకు కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి పరిహారం అందిస్తున్నట్టు తెలిపారు. గూగుల్ సంస్థ రాకతో విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, సీఐఐ సదస్సుల్లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరగనున్నాయని చెప్పారు. 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమిలి జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, టీడీపీ మండల అధ్యక్షుడు సరగడ అప్పారావు, ఆనందపురం మండల అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, పద్మనాభం మండల అధ్యక్షుడు కోరాడ రమణ, కార్పొరేటర్లు గాడు చిన్నకుమారి లక్ష్మీ, లడగల అప్పారావు, మొల్లి హేమలత, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, పిల్లా వెంకట్రావు,మొల్లి లక్ష్మణరావు, పంచదార్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కాగా 98వ వార్డు నూతన కమిటీ అధ్యక్షుడిగా పంచదార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గుసిడి అవినాశ్, ప్రధాన కార్యదర్శిగా బూర్లె కనకారావు, కోశాధికారిగా నాగరాజు, కార్యదర్శులుగా సిగ్గు బాబాలు నియమితులయ్యారు.

ఏడో వార్డు అధ్యక్షుడిగా అచ్చుతరావు

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం సింహాచలంలో ప్రమాణ స్వీకారం చేయించారు. వార్డు కమిటీ అధ్యక్షుడిగా కానూరి అచ్చుతరావు, ప్రధాన కార్యదర్శిగా బయపల్లి శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షుడిగా అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగోతి అప్పలరాజు, కార్యదర్శిగా కొమర కోటేశ్వరరావుతో పాటు మురళీ, రాంబాబు, రాజేశ్, బాలాజీ, శివ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరో వార్డు అధ్యక్షుడిగా గురునాథ్

కొమ్మాది : టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడిగా గరే గురునాథ్ నియమితులయ్యారు. పదేళ్లుగా ఆయన పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తించి అధ్యక్ష పదవి ప్రకటించారు. గురునాథ్‌ను నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

9వ వార్డు అధ్యక్షుడిగా సుబ్బరాజు

విశాలాక్షినగర్ : జీవీఎంసీ 9వ వార్డు అధ్యక్షుడిగా వేజెళ్ల సుబ్బరాజు నియమితులయ్యారు. ఈమేరకు తెలుగు మహిళా కార్యకర్తలు గురువారం సాయంత్రం ఆయన్ను సన్మానించారు. పార్టీ నాయకుడు అక్కరబోయన రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి, మద్ది మంగరాజు, శివకేశవ్ రెడ్డి, మోహిత్ వర్మ, ముప్పిడి ఉష, సత్య, సుధా, మంగా, లక్ష్మీ, ప్రభ, లీలా, నీలాపు లక్ష్మి పాల్గొన్నారు.

రెండో వార్డు అధ్యక్షుడిగా సత్యనారాయణ

తగరపువలస : జీవీఎంసీ రెండో వార్డు అధ్యక్షుడిగా జీరు సత్యనారాయణ నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా చెట్ల రమణ, ప్రధాన కార్యదర్శిగా బర్ల రాములు, కార్యనిర్వాహక కార్యదర్శిగా బడిగంట మహేశ్వరరావు, బోయి సాయికుమార్, బోర ఆనంద్ కుమార్, కార్యదర్శులుగా ఊళ్ల దుర్గారావు వనవాడ శివ, వూడికల సంతోష్‌కుమార్, కోశాధికారిగా కనకల సన్నిబాబును నియమించారు.

అక్షయ పాత్ర వంటశాలను సందర్శించిన జాగృతి యాత్రికులు


వంట శాలను పరిశీలిస్తున్న యాత్రికులు

ఆనందపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఐఐఎం రోడ్డులో ఉన్న అక్షయ పాత్ర వంట శాలను జాగృతి యాత్రికులు గురువారం సందర్శించారు. జాగృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా జాగృతి యాత్ర నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 580 యువత ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈనెల 8న ముంబాయిలో ప్రారంభమైన యాత్రీకులు దేశంలోని 12 నగరాలను సందర్శిస్తున్నారు. ఈమేరకు వారు అక్షయపాత్ర వంటశాలను సందర్శించి, పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు నిష్కించిన భక్తదాస మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులకు 75 వంటశాలల ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరించారు. ఒక్క విశాఖలోనే 25 వేల మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. జాగృతి యాత్ర నిర్వాహకులు వరుసగా 10వ సారి అక్షయ పాత్ర వంటశాలను సందర్శించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అంబరీన భక్తదాస, యు. విశ్వాస్, అశుతోష్ కుమార్, జాగృతి యాత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దిలో ఘనంగా ఆలయ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో అనుగ్రహభాషణం చేస్తున్న స్వామీజీలు

పద్మనాభం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్ది గ్రామంలో సాగర దుర్గ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. తొలుత వేద పండితులు గణపతి పూజ, పుణ్యాహవచనం నిర్వహించి వాస్తు, నవగ్రహ మండపారాధనలు చేశారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం దుర్గా సహిత లక్ష్మీ గణపతి హోమాలు చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపారు. గంగాపురం మలయాల లక్ష్మీనారాయణ ఆశ్రమ పీఠాధిపతి పరమాత్మానందగిరి స్వామి, నెల్లిమర్ల దుర్గాశక్తి పీఠం చిన్నస్వామి శ్రవణ చైతన్యానంద భక్తులకు అనుగ్రహబాషణం చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో విజయనగరం జెడ్పీ ఛైర్మన్, వైసీపీ భీమిలి నియోజకవర్గం కన్వీనరు మజ్జి శ్రీనివాసరావు, ఆయన కుమార్తె సిరి సహస్ర, ఎంపీపీ కె. రాంబాబు, ఆలయ నిర్వాహకులు, సర్పంచ్ బుగత సన్యాసమ్మ, సత్యనారాయణ దంపతులు, వైసీపీ నాయకులు మజ్జి వెంకటరావు, గాడు శ్రీను పాల్గొన్నారు.

రీజియన్ అభివృద్ధికి న్యూ విజన్

... 5వ పేజీ తరువాయి

2032 నాటికి రీజియన్ తలసరి ఆదాయం 7,400 డాలర్లు, 2047 నాటికి 42 వేల నుంచి 44 వేల డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అభివృద్ధికి ఏడు హబ్‌లు

రీజియన్ అభివృద్ధి కోసం మొత్తం ఏడు హబ్‌లను తయారుచేయాలని గుర్తించారు. వస్తువుల ఉత్పత్తి, ఐటీ, ఏఐ ఇన్నోవేషన్, గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్, పర్యాటకం, హెల్త్, అర్బన్ హౌసింగ్, మౌలిక వసతుల కల్పలో స్వావలంబన సాధించేలా హబ్‌లు పనిచేయనున్నాయి. మొత్తం ఆరు పోర్టులు, 12 మేజర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాంతాలను ఏర్పాటుచేస్తారు. రీజియన్‌లో 18 వ్యవసాయాభివృద్ధి ప్రాంతాలు, ప్రపంచస్థాయి నర్సరీలు, ఐదు ఫిషింగ్ హార్బర్లు, గుడ్లు ఉత్పత్తి కేంద్రాలు వస్తాయి. భోగాపురంలో ఏరో సిటీ, ఐఐఎం సమీపంలో ఎడ్యుకేషన్ స్కిల్ కేంద్రం, ఆనందపురంలో ఐటీ డేటా సెంటర్, విజయనగరంలో కేబుల్ ల్యాండ్ స్టేషన్, కాపులుప్పాడలో ఐటీ, జీసీసీ సెంటర్లు, మధురవాడలో ఐటీ పార్కు, 13 చోట్ల పర్యాటక కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. మూలపేటలో పారిశ్రామిక నగరం, శ్రీకాకుళంలో కొబ్బరి, జీడి తోటల పెంపకం, అనకాపల్లిలో అల్యూమినియం, గ్రీన్ హైడ్రోజన్, క్లీన్ టెక్ మ్యానుఫ్యాక్చరింగ్, బల్క్‌డ్రగ్ సిటీ, ఏటికొప్పాక కల్చరల్ విలేజ్, కాకినాడ, యానాంలో రివర్ క్రూయిజ్, కాకినాడలో గేట్‌వే పోర్టు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కాఫీ, జీడితోటల పెంపకంపై ఫోకస్ పెడతారు.

పెట్టుబడుల సదస్సుకు సర్వం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

ఎటు చూసినా భాగస్వామ్య సదస్సు కోలాహలం కనిపిస్తోంది. సదస్సుకు ముందు ఒకరోజు ముందు నోవాటెల్ వేదికలో 35 ఒప్పందాలు జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మొత్తం రూ.3.65 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలపై సంతకాలు చేశారు. వీటిలో రూ.2.65 లక్షల కోట్లు కేవలం ఇంధన రంగంలోనివే. వీటి ద్వారా 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కాగా రెండ ్రోజుల సదస్సు జరిగే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

మొత్తం ఎనిమిది హాళ్లు ఏర్పాట్లుచేశారు. హాలు-5లో ప్రధాన వేదికపై ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నది. సదస్సుకు సుమారు 2,500 మంది ప్రతినిధులు హాజరవుతారు. అతిథులకు 700 కార్లు వినియోగిస్తున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి హోటళ్ల వరకు వారిని తీసుకురావడానికి 14 బస్సులు ఏర్పాటుచేశారు. అతిథుల కోసం 1,200 గదులను ముందుగానే సిద్ధం చేశారు. అయితే ఈ సంఖ్య రెండు వేలకు పెరిగిందని చెబుతున్నారు. కొందరి కోరిక మేరకు హోమ్‌స్టేలో బస ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొనేందుకు కొంతమంది పారిశ్రామిక దిగ్గజాలు ఇప్పటికే నగరానికి చేరుకోగా, మరికొందరు శుక్రవారం రానున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చిత్రంలో మంత్రి లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ కూడా ఉన్నారు.

గూగుల్ రాకతో విశాఖకు విశ్వ ఖ్యాతి

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరానికి గూగుల్ డేటా సెంటర్ రావడం, పొరుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన రుషికొండ ఐటీ సెజ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఐటీ రంగంలో ప్రముఖ స్థానంలో ఉన్న కర్ణాటక, సొంత రాష్ట్రమైన తమిళనాడును కాదని గూగుల్ సీఈవో ఏపీలో రూ. 1.3 లక్షల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. తమిళనాడు ఎన్నికల్లో గూగుల్ డేటా సెంటర్ ప్రతిపక్షాలకు ప్రధానాంశం కానుందని అభిప్రాయపడ్డారు. గూగుల్‌ను నగరానికి తీసుకువచ్చి విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనుభవం ఉన్న విజనరీ లీడర్‌కు, యువ నాయకత్వం తోడవ్వడంతో జెట్ స్పీడ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మటన్ మార్ట్స్ ఫిష్ సెంటర్లు, పచ్చళ్ల వ్యాలీలు, మామిడి తాండ్ర జోన్లు, అప్పడాల హబ్‌లు, మసాల ఉత్పత్తుల కారిడార్‌లు ఏర్పాటు చేస్తే, కూటమి ప్రభుత్వం 16 నెలల్లో గూగుల్, క్వాంటమ్ వ్యాలీ, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, పిఫీ వంటి అంతర్జాతీయ సంస్థలను తీసుకువచ్చిందని తెలిపారు. అసమర్థ పాలనకు, సమర్థమైన నాయకత్వానికి గల తేడాను ప్రజలు గమనించాలన్నారు.

జోడుగుళ్లపాలెం తీరంలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాక్షినగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జోడుగుళ్లపాలెం, తెన్నేటీ పార్కు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభించింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. తెన్నేటీ పార్కు సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా బోరిగుమ్మ మండలానికి చెందిన కలిశెట్టి వినోద్‌కుమార్‌గా ప్రాథమికంగా గుర్తించారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఆయన స్వగ్రామానికి వెళ్లి, అక్కడి నుంచి నగరానికి వచ్చి తీరంలో ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు. ఈమేరకు మృతుడి భార్యకి సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అయ్యప్పస్వామికి పుష్పాలంకరణ



భీమునిపట్నం (రూరల్), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లక్ష్మీపురం అయ్యప్ప సేవా పీఠంలో స్వామివారిని పలు రకాల పూలతో గురువారం అలంకరించారు.విగ్రహానికి ఎనిమిది రకాల పూల దండలు వేసి, పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

భవిష్యత్తు సిటీగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

ఎంతో శ్రమించామన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించిందన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌తో పాటు ప్రపంచంలో ప్రముఖ సంస్థలన్నీ విశాఖలో తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయని, యువతకు ఉద్యోగావకాశాలు మరింత మెరుగవుతాయన్నారు.

పారిశ్రామికీకరణ దిశగా...

అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నమో అంటే నాయుడు, మోదీ అనేలా డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్‌లా దూసుకుపోతోందన్నారు. ఎన్నికల్లో తన కంటే ఎక్కువ మెజారిటీ వచ్చిన నేతలు వేదికపైనే ఉన్నారని, పార్లమెంట్ పరంగా ఎంపీ భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారని, 2019 ఎన్నికల్లో ఏపీలో ఓటమి చూసిన విశాఖ ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టారని, వారి అభిమానానికి తగ్గట్టుగా అభివద్ధి చేసి చూపిస్తామన్నారు.

అన్ని రంగాల్లో అగ్రపథం

అన్ని రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌ను ఎలా తీర్చిదిద్దారో రాష్ట్రాన్ని కూడా నూతన శకం వైపు నడిపిస్తారన్నారు. వచ్చే ఏడాదికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని, దీంతో ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తుందన్నారు.

లోకేశ్ అవిరళ కృషి: ఎంపీ శ్రీభరత్

విశాఖకు అనేక పారిశ్రామిక, ఐటీ సంస్థలు రావడంలో మంత్రి లోకేశ్ కృషి చాలా ఉందని, ఆయన కష్టంతో ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలు లభించడం ఆనందించదగిన విషయమని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోందని, గూగుల్ లాంటి దిగ్గజ సంస్థను తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేశ్‌కే సాధ్యమయిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మిట్ పెట్టి అప్పడాల హబ్, మటన్ మార్టులు, చేపల దుకాణాలు తీసుకువస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ ఐటీ సంస్థలు వస్తున్నాయన్నారు.

మంత్రికి ఐటీ సంస్థల కృతజ్ఞతలు

గత ప్రభుత్వంలో రావాల్సిన ఇంటెన్సివ్‌లను చెల్లించడంలో మంత్రి లోకేశ్ కీలక పాత్ర పోషించారని, ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఐటీ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. విశాఖలో ఐటీ రంగం లోకేశ్ కృషితో అగ్రపథాన దూసుకుపోతుందనే నమ్మకం కలుగుతోందన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే నాగమాధవి, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఛైర్మన్ వరప్రసాదరెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, డబ్ల్యూటీసీ డైరెక్టర్ వంశీకృష్ణ, స్థానిక నాయకులు, ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సదస్సుకు మూడంచెల భద్రత

... 5వ పేజీ తరువాయి

అధికారుల పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహిస్తారు.

భారీగా బలగాలు

సదస్సు భద్రత కోసం డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా పర్యవేక్షణలో సీపీ శంఖబ్రతబాగ్చి ఆధ్వర్యంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లు, మరో ఎనిమిది మంది అదనపు ఎస్పీలు, 32 మంది డీఎస్పీలు, 89 మంది సీఐలు, 192 మంది ఎస్ఐలు, సుమారు రెండు వేల మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులతో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఏర్పాట్లు పరిశీలించిన డీజీపీ

ప్రాంగణంలోని ప్రధాన వేదిక, ఇతర సమావేశ హాళ్లు, ప్రతినిధుల క్యాబిన్‌లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఎగ్జిబిషన్ హాల్‌తోపాటు కమాండ్ కంట్రోల్‌రూమ్, పార్కింగ్ ప్రాంతాలను డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా గురువారం పరిశీలించారు. ప్రాంగణంలో ఒక త్రెడ్ డ్రోన్‌తో పాటు 15 డ్రోన్ కెమెరాలు, 155 సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామని, సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి వేదిక వద్దకు చేరుకునేలా ప్రత్యేక యాప్‌ను రూపొందించామని సీపీ శంఖబ్రతబాగ్చి డీజీపీకి వివరించారు. నగరంలోని అన్నిహోటళ్లు, లాడ్జిలు, రిసార్టులు, గెస్ట్‌హౌస్‌లలో నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని, కీలక ప్రాంతాల్లో పోలీస్ పికెట్‌లు ఏర్పాటుచేశామన్నారు. ప్రతినిధులు ప్రాంగణానికి వచ్చిపోయే మార్గాల్లో ప్రతి కదలిక కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు 'అస్త్రం' యాప్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. సదస్సు రెండు రోజులు భద్రతా పరంగా ఎలాంటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీపీకి డీజీపీ సూచించారు.

డీజీపీకి స్వాగతం పలికిన డీఐజీ



డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను స్వాగతం పలుకుతున్న డీఐజీ గోపినాథ్ జెట్టి

మద్దిలపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సీఐఐ భాగస్వామ్య సదస్సు భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణకు గురువారం నగరానికి వచ్చిన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు విశాఖ రేంజ్ డీ ఐజీ గోపినాథ్ జెట్టి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సదస్సు భద్రతా ఏర్పాట్లను డీజీపీకి వివరించారు. సదస్సు నిర్వహణ, బందోబస్తు, తనిఖీలు, ఇతర చర్యలపై చర్చించారు.

సంపత్ వినాయగర్‌ను దర్శించుకున్న వీఎంఆర్డీఏ కమిషనర్



తేజ్‌భరత్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో ప్రసాదరావు

సిరిపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వీఎంఆర్డీఏ కమిషనర్‌గా నియమితులైన తేజ్ భరత్ గురువారం సంపత్ వినాయగర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈవో ప్రసాదరావు, అర్చకులు స్వాగతంపలికారు. వినాయకుడికి ప్రత్యేక అర్చన, పూజలు చేసిన అనంతరం వేదాశీర్వాదం, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

రైళ్లలో చోరీలకు పాల్పడిన నిందితుడి అరెస్టు

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన దొంగతనం ఘటనపై జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ లక్కోజు ఉదయ్‌భాస్కర్, కానిస్టేబుల్స్ జి.దుర్గాప్రసాద్, టీజే వర్మ, బి.మహేశ్, తెర్లి శంకరావు బృందం ముమ్మర దర్యాప్తు చేపట్టి, అనకాపల్లికి చెందిన ముత్యాల సింహాద్రి అలియాస్ పండును పట్టుకుని అతడి వద్ద నుంచి రూ.22 వేల విలువైన 61 మొబైల్ ఫోన్లు, రూ.68 వేలును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

సినిమా గైడ్

- **కాంత** : మెలోడి, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీకన్య-2 (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), ఎస్.వి.సి. సీతారామయ్య (పరవాడ),
- **జిగ్రీస్** : జగదాంబ
- **శివ, రన్నింగ్ మాన్** : శారదా
- **దే దే ప్యార్ దే** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : శ్రీవెంకటేశ్వర, కిన్నెర (మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రండ్** : శ్రీకన్య, లీలామహల్, కిన్నెర (మద్దిలపాలెం), ఊర్వశి (కంచర పాలెం), మోహిని (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి).
- **మాస్ జాతర** : నరసింహ (గోపాలపట్నం), కన్య (గాజువాక),

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 36, వంకాయలు (తెలుపు) 54, వంకాయలు (నలుపు) 66, బెండకాయలు 58, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 54, బీరకాయలు 56, ఆనపకాయ 42, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 26, క్యారెట్ 58, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 72, అల్లం (పాతది) 64, బరబాటి 50, ముల్లంగి 40, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 60, దోస కాయలు 42, వెల్లుల్లి (పెద్దవి) 60, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 32, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 24, చేమ దుంపలు 30, చిలగడదుంపలు 36, కంద 46, దేముడుచిక్కుడు 74, గోరు చిక్కుడు 42, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	595
విజయనగరం	599
శ్రీకాకుళం	599

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	107
లైవ్ ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

సదస్సు కోసం ఏయూ ప్రాంగణం బహు సుందరం

» 40 దేశాల నుంచి విచ్చేసే వ్యాపార దిగ్గజాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



వందల కార్ల పార్కింగ్‌కు వీలుగా రూపొందించిన విశాల మైదానాలు

మద్దిలపాలెం,నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వ్యాపార వైభవానికి వన్నె తెచ్చే విధంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం సిద్ధమైంది. రోడ్లు పార్కులను మైమరిపించే మొక్కల పచ్చదనంతో కొత్తదనాన్ని సంతరించుకున్నాయి. విద్యుద్దీపాల అలంకరణతో కనువిందు చేస్తున్నాయి. సదస్సుల కోసం ఫైవ్‌స్టార్స్ హోటల్స్‌కు దీటుగా కాన్ఫరెన్స్ హాల్స్‌తో ప్రాంగణం ముస్తాబైంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భాగస్వామ్య పెట్టుబడుల సదస్సు ముఖ్య ప్రాంగణమైన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం కొత్త శోభను సంతరించుకొంది. రోడ్డుకు ఇరువైపులా అందమైన మొక్కలు, రంగులతో నూతన శోభతో ఉట్టిపడుతోంది. 14, 15వ తేదీల్లో ఇక్కడ సదస్సులు నిర్వహించడంతో అత్యంత ఏయూను సుందరంగా తీర్చిదిద్దారు. 40 దేశాల నుంచి హాజరయ్యే పారిశ్రామిక దిగ్గజాల కోసం ఫైవ్‌స్టార్ హోటల్స్ రేంజ్‌లో ఏర్పాట్లు చేశారు. వేలమంది కూర్చోనేందుగా వీలుగా అధునాతన హంగులతో కాన్ఫరెన్స్ హాల్స్ రూపొందించారు. వేదిక వద్ద అతిపెద్ద ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేశారు. ప్రతినిధుల విశ్రాంతి కోసం పరిశుభ్రమైన వసతి సదుపాయాలు సమకూర్చారు. సదస్సుకు హాజరయ్యే వారికోసం ప్రయాణ సదుపాయంలో భాగంగా కార్‌పార్కింగ్ సిద్ధం చేశారు. ఏయూ హెలీపాడ్ ఎదురుగా ప్రభుత్వ అధికారులు, సదస్సుకు ఎదురుగా ఉన్న కొత్త మైదానంలో డెలిగేట్స్ వినియోగించే కార్ల పార్కింగ్ ఏర్పాటు చేశారు. సీఐఐ సదస్సు ప్రాంగణానికి మద్దిలపాలెం, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డుల మీదుగా ప్రవేశాలు కల్పించారు. మద్దిలపాలెం నుంచి డెలిగేట్స్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు నుంచి ప్రోటోకాల్స్ వాహనాలకు ప్రవేశాన్ని నిర్ణయించారు. కాగా, ఈ సదస్సుకు భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. నిరంతర పోలీస్ నిఘా, పోలీస్ ఉన్నతాధికారులు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో సదస్సుకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు.

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్శిస్తున్న ఏపీ

- **సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం**
- **గత 18 నెలల్లో రూ.9 లక్షల కోట్లు పెట్టుబడులు, 8 లక్షల ఉద్యోగాలు**
- **రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



సీఐఐ సదస్సు ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి

మద్దిలపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్శిస్తోందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఏయూలోని సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలోని ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రానికి సీఐఐ సదస్సుకు ముందు, ఆ తర్వాత అనే రీతిలో అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెళ్లిపోయిన పరిశ్రమలు సైతం వెనక్కి వస్తున్నాయని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషితో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. సుమారు రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సమావేశాలకు ముందే కంపెనీల భూమి పూజలు జరుగుతున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి పెద్ద సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రూ.9 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

రాష్ట్రంలో ఇప్పుడు ప్రారంభించిన ఇళ్లకు కేంద్ర నిధులు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం మధ్యలో వదిలేసిన ఇళ్లను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మరి కొద్ది రోజుల్లో రెండో విడత ఇళ్లకు గృహప్రవేశం చేస్తామని వెల్లడించారు.

పర్యాటక కేంద్రంగా విశాఖ

» మంత్రి కందుల దుర్గేశ్



మ్యూజియంలో మంత్రి దుర్గేశ్, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

సిరిపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పర్యాటకానికి చిరునామాగా మారిన విశాఖను సందర్శకులు మెచ్చేలా అభివృద్ధి చేస్తామని పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. నగరంలోని టీయూ 142 యుద్ధ విమాన మ్యూజియంలో ఏర్పాటుచేసిన మాయా వరల్డ్, హెలికాప్టర్ మ్యూజియంను గురువారం సందర్శించారు. పర్యాటకులను ఆకర్షించేలా అందుబాటులోకి తీసుకొచ్చామని, కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు శివరాత్రికి సిద్ధమవుతుందని, దేశంలోనే పొడవైన గ్లాస్ బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విశాఖను పర్యాటకం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు వీఎంఆర్డీఏ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ప్రణవ్ గోపాల్ వివరించారు. అనంతరం మంత్రి దుర్గేశ్‌ను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.


అప్పన్న ఆలయానికి ప్రముఖుల తాకిడి



మెక్సికో మంత్రి హెచ్‌ఈ మిస్టర్ ఎసాపు గార్జా



ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు దంపతులు



స్పైస్ రాకెట్ సీఈవో ఎగ్గే కోవెన్

సింహాచలం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరగనున్న సీఐఐ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన దేశ, విదేశాల ప్రముఖులు గురువారం సింహాచలం వరాహలక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు దంపతులు, మెక్సికో దేశ ఆర్థిక శాఖమంత్రి హెచ్‌ఈ మిస్టర్ ఎసాపు గార్జా, అంతర్జాతీయ వ్యాఖ్యాత, స్పైస్ రాకెట్ సీఈవో ఎగ్గేకోవెన్, తదితరులకు డిప్యూటీ ఈవో సింగం రాధ స్వాగతించారు. కప్పస్తంభ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకులు ప్రత్యే కపూజలు చేశారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలు, అధి కారులు శేషవస్త్రాలు,ప్రసాదాలను అంద జేశారు.

పోలీస్, సీఆర్పీఎఫ్ పరస్పర సహకారంతో బలోపేతం



సీఆర్పీఎఫ్ ఐజీ విపుల్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఐజీ గోపినాథ్ జెట్టి

మద్దిలపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) బక్కన్నపాలెంలోని 234 బెటాలియన్ క్యాంప్‌లో గురువారం సీఆర్పీఎఫ్ ఐజీ విపుల్‌కుమార్‌ను విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు ఉన్నతాధికారులు వామపక్ష తీవ్రవాదం పరిస్థితులు, భద్రతా చర్యలు, సంయుక్త ఆపరేషన్ల సమన్వయం, సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

» ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



నేతలతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

వెంకోజీపాలెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరువయ్యేలా నూతనంగా ఎన్నికైన టీడీపీ వార్డుకమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచించారు. గురువారం కొత్త వెంకోజీపాలెంలోని వుడా కల్యాణ మండపంలో నూతన కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ ప్రజా సమస్యలను మరింత లోతుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే సదుద్దేశంతోనే వార్డులోని వివిధ కమిటీలను నియమించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా తమ కార్యకలాపాలను నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీలతో ఎమ్మెల్యే పార్టీకి కట్టుబడి ఉంటామని, సమాజాభివృద్ధికి కృషి చేస్తామని, అవినీతికి తావివ్వమని వంటి అంశాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీలు, అనుబంధ కమిటీలు, నామినేషన్ పదవులు పొందిన వారికి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీటీడీ విశాఖ సలహాదారు చోడే వెంకట పట్టాభిరామ్ ,రాష్ట్ర నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బొట్టా వెంకటరమణ, 15, 18 వార్డుల కార్పొరేటర్లు అప్పారి శ్రీవిద్య, గొలగాని మంగవేణి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, తూర్పు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి, మాజీ కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్స్ ఇంచార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలిరోజు 18 ప్లీనరీలు...

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : భాగస్వామ్య సదస్సు తొలిరోజు 18 ప్లీనరీలు నిర్వహిస్తారు. ఐదో హాల్‌లోని ప్రధాన వేదిక నుంచి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉదయం 8.30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అదే వేదికపై సీఎం చంద్రబాబు కీనోట్ ప్రసంగం చేస్తారు.

ఉదయం 11.30 - 12.45 గం.లు: నాలుగు ప్లీనరీలు జరుగుతాయి. హాల్ నంబర్-2, హాల్ నంబర్ -4లో 'సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం-కొత్త జియో-ఆర్థిక వ్యవస్థలో దిశానిర్దేశం' అనే అంశంపై జరిగే ప్లీనరీలో సీఐఐ అధ్యక్షుడు, మోడరేటర్ రాజీవ్‌మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొంటారు. హాల్ నంబర్-1, 4లో 'ఆలోచనలను ప్రపంచ ప్రభావంగా మార్చడం-సమగ్రత, స్థిరమైన ఆవిష్కరణను వేగవంతం చేయడం' అంశంపై నిర్వహించే రెండో ప్లీనరీలో ఐటీ మంత్రి నారా లోకేశ్ పాల్గొంటారు. హాల్ నంబర్-3, 4లో జరిగే ప్లీనరీలో 'రష్యా-భారత్ భవిష్యత్తు సహకారం' అనే అంశంపై రష్యన్ ఫెడరేషన్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఉపమంత్రి అలెక్సీ గ్రూజెవ్ కీలక ప్రసంగం చేస్తారు. హాల్ నంబర్-5లో కేంద్ర మంత్రి పీయూశ్‌గోయల్‌తో స్టాండ్‌ఎలోన్ సెషన్ జరుగుతుంది.

మధ్యాహ్నం 1.45 - 2.30 గం.లు : నాలుగు ప్లీనరీలు జరుగుతాయి. హాల్‌నంబర్-5లో 'వికసిత్ భారత్ కోసం ఏఐ- ఎనిమిది శాతం స్థిర వృద్ధికి మార్గసూచిక' అనే అంశంపై నిర్వహించే ప్లీనరీ-3లో ముఖ్యమంత్రి చంద్రబాబు, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే పాల్గొంటారు. హాల్ నంబర్ 2, 4లో 'వృద్ధి, అవకాశాలు, సహకారంపై పెట్టుబడిదారుల దృష్టికోణం' అనే అంశంపై ఐటీ మంత్రి లోకేశ్ అధ్యక్షతన ఆ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మోడరేటర్‌గా ప్లీనరీ జరుగుతుంది.

హాల్‌నంబర్-1, 4లో 'విజన్ 2047: భారత్ భవిష్యత్తుకు రూపం ఇస్తున్న యువత' అనే అంశంపై జరిగే ప్లీనరీలో మంత్రి లోకేశ్, సంజీవ్‌గోయంకా గ్రూప్ వైస్ చైర్మన్ శశ్వత్‌గోయంకా పాల్గొంటారు. హాల్‌నంబర్-3, 4లో 'జపాన్-భారత్ సహకారం' అనే అంశంపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జపాన్ రాయబారి ఓనో కైఇచి కీలక ప్రసంగం చేస్తారు. మధ్యాహ్నం 1.30 నుంచి 2.45 గంటల వరకు హాల్‌నంబర్-3,4లో 'జపాన్‌తో సాంకేతిక భాగస్వామ్యం' అనే అంశంపై మంత్రి టీజీ భరత్, జపాన్ రాయబారి ఓనో కేఇచి సంయుక్తంగా కీలక ప్రసంగం చేస్తారు.

మధ్యాహ్నం 2.45 - 3.30 గం.లు: హాల్ నంబర్-5లో 'వృద్ధికి ద్వారం వాణిజ్యం, పెట్టుబడులు అవసరం' అనే అంశంపై జరిగే ప్లీనరీలో యూనెస్కాప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్మిడా సల్సియా అలిస్జహ్బానా, మయన్మార్ వాణిజ్యశాఖ ఉపమంత్రి మిన్‌మిన్, కాంబోడియా వాణిజ్యశాఖ ఉపమంత్రి వినిన్‌మిన్, ఇండోనేషియా అధ్యక్షుడు టెట్సుయావాటానాబే పాల్గొంటారు. హాల్‌నంబర్-1, 4లో 'ఆంధ్రప్రదేశ్-రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష, డ్రోన్ల రంగాల్లో వ్యూహాత్మక కేంద్రంగా అభివృద్ధి, ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు సాగే ప్రయాణం' అనే అంశంపై మంత్రి టీజీ భరత్, ఇస్రో సలహాదారు డాక్టర్ ఎస్.సోమనాథ్ పాల్గొంటారు. హాల్‌నంబర్-3, 4లో 'వికసిత్ భారత్ కోసం ఏఐ, జినోమిక్స్ వినియోగం' అనే అంశంపై డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనోమ్ గెబ్రెయేషస్ వర్చువల్‌గా పాల్గొంటారు.

మధ్యాహ్నం 3.45 - 4.30 గం.లు: హాల్ నంబర్-5లో 'బహుపక్షీయతను బలపరిచే చర్య: నమ్మకం, భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధి' అనే అంశంపై సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ ప్రసంగిస్తారు.

సాయంత్రం 4.45 - 5.30 గం.లు : హాల్ నంబర్-2, 4లో కంట్రీసెషన్ జరుగుతుంది. హాల్‌నంబర్1లో 'ప్రపంచ మార్పుల మధ్య ఆవిష్కరణ, అధునాతన పదార్థాలు, సెమీ కండక్టర్లు, కీలక ఖనిజాల్లో అవకాశాలు' అనే అంశంపై వెనెజువెలా గనుల మంత్రి హెక్టార్ జోస్ సిల్వాహెర్నాండెజ్, మొజాంబిక్ ట్రేడ్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనియో గ్రిస్పోస్ పాల్గొని ప్రసంగిస్తారు.

సాయంత్రం 6.45 - 7.30 గం.లు : హాల్ నంబర్-5లో 'చర్చ సంభాషణగా మారేచోటు: భారతదేశంలోని టైర్-2 నగరాల్లో ఐటీ, జీసీసీ అవకాశాలు' అనే అంశంపై ఐటీ మంత్రి లోకేశ్ అధ్యక్షతన ప్లీనరీ జరుగుతుంది.

హాల్ నంబర్-2,4లో 'బహుళ ధ్రువ ప్రపంచంలో ఆర్థిక ప్రయోజనాలను భద్రపరచడం' అనే అంశంపై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక ప్రసంగం చేస్తారు.

హాల్ నంబర్-3,4లో 'సింగపూర్, ఆంధ్రప్రదేశ్: నేటి సవాళ్లను ఎదుర్కొంటూ రేపటి అవకాశాలను అన్వేషిస్తూ...' అనే అంశంపై జరిగే ప్లీనరీలో సింగపూర్ పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులు పాల్గొంటారు.

కాగా, తొలిరోజు సదస్సు ముగిసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి హోటల్ రాడిసన్ బ్లూ హోటల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

'బాబు' బ్రాండ్ ఇమేజ్‌తో పెట్టుబడుల వెల్లువ

» భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



సైకత శిల్పాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా, తదితరులు

సాగర్‌నగర్ నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులువెల్లువలా వస్తున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ .... గూగుల్ డేటా సెంటర్‌లను స్వాగతిస్తూ రుషికొండ బీచ్‌లో రూపొందించిన సైకత శిల్పాన్ని గురువారం సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రంలోని పరిశ్రమలను జగన్ తరిమేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక అంతర్జాతీయ సంస్థలు లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు రావడం శుభసూచకమన్నారు. సీఐఐ సమ్మిట్‌లో పది లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరగనున్నాయని అనేకమంది పెట్టుబడిదారులుతమ ఒప్పంద ప్రతిపాదనలకు సమ్మిట్‌లో చోటు కల్పించాలని ఇప్పటికీ కోరుతున్నారన్నారు. విశాఖకు వచ్చే పరిశ్రమల్లో అత్యధిక శాతం భీమిలి నియోజకవర్గంలోనే ఏర్పాటు కావడంపై ఆనందరం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్, సీఐఐ సమ్మిట్ కాన్సెప్ట్‌తో సైకత శిల్పాన్ని రూపొందించిన కళాకారుడు అప్పలనరసింహాన్ని గంటా అభినందించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, జిల్లా టూరిజం అధికారి మాధవి, కల్యాణి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, గాడు చిన్నకుమారి, పిల్లా వెంకటరావు, నాగోతి సత్యనారాయణ, కె.అచ్యుతరావు, శాఖరి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తుది దశకు ఆలిండియా పోస్టల్ టీటీ టోర్నీ

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత పోస్టల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ టోర్నీ చివరి దశకు చేరింది. ఎస్ 3 స్పోర్ట్స్ ఎరీనాలో గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఆకాశ్‌నాథ్ (వెస్ట్ బెంగాల్) 4-0 స్కోరుతో భుమిన్ (గుజరాత్)పై, కౌశిక్ పుఖాన్ (వెస్ట్ బెంగాల్) 4-1 స్కోరుతో రాజ్‌కుమార్ (తమిళనాడు)పై, ఇల్‌సయ్యద్ హుస్సేన్ (అసోం) 4-0 స్కోరుతో సునీల్ సిక్రి (పంజాబ్)పై పవన్ కుమార్ (తెలంగాణ) 4-0 స్కోరుతో మెహతా (రాజస్థాన్)పై గెలుపొంది సెమీస్‌కు చేరారు.

మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో శైలు నూర్‌బాషా (ఆంధ్ర) 4-0 స్కోరుతో అనుపరథ్ (తెలంగాణ)పై, అభినవ్ రమేష్ (తమిళనాడు) 4-0 స్కోరుతో సంగీత (వెస్ట్ బెంగాల్)పై, పౌలమి దాస్ (వెస్ట్ బెంగాల్) 4-0 స్కోరుతో రంజి (పంజాబ్)పై, సయని బోస్ (వెస్ట్ బెంగాల్) 4-0 స్కోరుతో సోనాలి జోషిపై విజయం సాధించి సెమీస్‌కు ప్రవేశించారు.

కాగా, వెటరన్ విభాగంలో జె.రాజ్‌కుమార్ (తమిళనాడు) విన్నర్‌గా జి.రమేష్‌కుమార్ (తెలంగాణా) రన్నరప్‌గా నిలిచారు. పురుషుల డబుల్స్‌లో ఆకాశ్‌నాథ్-సౌరవ్ (వెస్ట్ బెంగాల్) విన్నర్‌గా పవన్-ఉమేష్ (తెలంగాణ) రన్నరప్‌గా నిలిచారు. మహిళల డబుల్స్‌లో సయని-సంగీత (వెస్ట్ బెంగాల్), శైలు నూర్‌బాష-శ్రీలక్ష్మి(ఆంధ్ర)... మిక్స్‌డ్ డబుల్స్‌లో వీవీ వాలందివ్య గోయల్ (గుజరాత్), పౌలమిదాస్-ఆకాశ్ (వెస్ట్ బెంగాల్) విన్నర్, రన్నరప్ స్థానాలను సాధించారు.

స్కూబా డైవింగ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు



స్కూబా డైవింగ్‌కు సిద్ధమైన క్యాడెట్లు

సిరిపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : డిఫెన్స్ ఎన్‌సీసీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్కూబా డైవింగ్ సాహస కోర్సులో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు గురువారం విశాఖలో శిక్షణ సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 102 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నేవీ యూనిట్ కమాండర్ గౌరవ్ మిశ్రా మాట్లాడుతూ సాహసంతో కూడిన డైవింగ్ శిక్షణకు యువత ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. స్కూబా డైవింగ్ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, సవాల్‌తో కూడిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనేది నేర్చుకోవచ్చన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు సాయుధ దళాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ నేవీ మెడికల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ ఎ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు మరిచారా!

- మొంథా తుఫాన్ సమయంలో కుంగిన జాతీయ రహదారి
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న అధికారులు

సీతంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరానికే ప్రధాన కూడలి గురుద్వార్ సమీపంలో జాతీయ రహదారి ముంథా తుఫాన్ సమయంలో కుంగిపోయింది. అయితే అప్పటికప్పుడు స్టాపర్స్ పెట్టి కుంగిన ప్రాంతంలో ప్రత్యేక వలయాన్ని ఏర్పాటు చేసి అటు వైపు వాహనాలు వెళ్లకుండా అప్రమత్తం చేసేలా హెచ్చరిస్తూ ప్రకటనలు ఏర్పాటు చేశారు. కానీ ఎలాంటి మరమ్మతులు నిర్వహించలేదు.

జాతీయ రహదారిపై రోజూ కొన్ని వేలాది చిన్న, పెద్ద వాహనాలు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో భారీ లోడుతో లారీలు వేగంగా ప్రయాణిస్తుంటాయి. ఇటువంటి జాతీయ రహదారిపై కుంగిపోయిన రోడ్డును ఇప్పటి వరకూ మరమ్మత్తులు చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చని వాహనదారులు, స్థానికులు మండిపడుతున్నారు. ఒకవేళ రాత్రి పూట రెండు వాహనాలు వేగంగా పక్కపక్కనే వస్తే కుంగిపోయిన రహదారిలో పడి ప్రమాదం సంభవించే పరిస్థితి ఉందని, కుంగిపోయిన జాతీయ రహదారిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మలు చేయాలని అంతా కోరుతున్నారు.



గురుద్వార్ కూడలి సమీపంలో కుంగిన రహదారి

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించండి

- తహసీల్దార్‌కు 51వ వార్డు కార్పొరేటర్ వెంకటరమణ వినతి

మాధవధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) ; జీవీఎంసీ 51వ వార్డు పరిధి 48ఏ చివరి బస్టాప్ సమీపంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డును ఎదురుగా ఉన్న 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ బుధవారం స్థానిక కార్పొరేటర్ ఆర్. వెంకటరమణ గోపాలపట్నం అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనధికార కంటైనర్ బడ్డీలు అమర్చిన స్థలంలో ఈ మేరకు వీఆర్వో, సచివాలయ సిబ్బంది ఆక్రమణల్ని తొలగించి, ప్రభుత్వ భూమిగా పేర్కొంటు హెచ్చరిక బోర్డు అమర్చారు. తిరిగి వెంటనే ఓ ప్రైవేటు వ్యక్తి ఈ స్థలంలో ప్రభుత్వ భూమి బోర్డుని తొలగించి, ప్రహరీ నిర్మాణం చేపట్టి, కరెంటు మీటరు కూడా ఏర్పాటు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై 51వ వార్డు కార్పొరేటర్ గురువారం అర్బన్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు సువర్ణబాయిని కలిసి ఫిర్యాదు చేశారు. ల్యాండ్ గ్రామింగ్ యాక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవానికి గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2018లో ఇక్కడి స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి, అప్పటి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళా మండలి కార్యాలయానికి శంకుస్థాపన కూడా చేసినట్టు స్థానిక వుడా కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. గతంలో వీరు కూడా తహసీల్దారు, జిల్లా కలెక్టరు కార్యాలయాలకు ఫిర్యాదు చేసినా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకోలేదని కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ భూమిలో ఉన్న విద్యుత్ మీటరు అడ్రస్ కంచరపాలెంలో ఓ స్లమ్ ఏరియాకి చెందినదిగా గుర్తించినట్టు తెలిపారు.


డెప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్

స్విమ్మింగ్‌లో ప్రీతికి స్వర్ణ, రజత పతకాలు

విశాఖపట్నం స్పోర్ట్స్/ సీతమ్మధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి మహిళల అండర్-19 స్విమ్మింగ్ టోర్నీలో బుల్లయ్య కళాశాలలో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి.ప్రీతి రెండు స్వర్ణ, ఒక రజత పతకం సాధించింది. ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరిగిన ఈ టోర్నీలో 100 మీ., 50 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్న ప్రీతి... 200 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజత పతకం సాధించి త్వరలో ఢిల్లీలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి మధుకుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ బీఆర్ఎస్ లక్ష్మణరెడ్డి తదితరులు ప్రీతిని అభినందించి జాతీయ టోర్నీ కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.


ప్రీతిని అభినందిస్తున్న బుల్లయ్య కళాశాల యాజమాన్య ప్రతినిధులు

సేఫ్టీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంచరపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర సాంకేతి విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రమణ తెలిపారు. కెమికల్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రియల్ సేఫ్టీ, కెమికల్ సేఫ్టీ అంశాల్లో శిక్షణ అందించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ కెమికల్ కళాశాల నుంచి దరఖాస్తులు తీసుకుని అందజేయాలని సూచించారు. దరఖాస్తులతో పాటు అభ్యర్థులు అర్హతలు, అనుభవం తదితర అంశాలను పేర్కొనాల్సి ఉంటుంది. దరఖాస్తుల అందిన ప్రాధాన్యతా క్రమంలో కొద్దీ సీట్లును భర్తీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రమణ తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మురళీనగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) ; స్థానిక ప్రభుత్వ పిల్లల, మహిళా శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రోజువారీ ప్రత్యేక కార్యక్రమాలతో వారం రోజుల పాటు గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రాధాన్యాన్ని చాటి చెప్పేలా వారోత్సవాలను నిర్వహించనున్నట్టు గ్రంథాలయాధికారి వై.పద్మజ తెలిపారు. 14న జాతీయ పతాకావిష్కరణ అనంతరం బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి నిర్వహించనున్నారు. 15న పుస్తక ప్రదర్శన, 16న చిత్రలేఖనం 17న వక్తృత్వ పోటీల నిర్వహణ తదితర కార్యక్రమాలతో గ్రంథాలయాలపై బాలలు, విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. 20వ తేదీన వారోత్సవాల ముగింపు రోజున పోటీల్లో విజేతలైన బాలలకు బహుమతుల ప్రదానం చేపడతామని గ్రంథాలయాధికారి తెలిపారు.

బాక్సింగ్‌లో స్వర్ణ పతక విజేతకు అభినందనలు

సీతంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పతకాలు సాధించిన క్రీడకారులను అభినందించి ప్రోత్సహించనప్పుడే వారిలో కృషి పట్టుదల పేరుగుతుందని మైక్ బాక్సింగ్ క్లబ్ స్పాన్సర్ సంపంగి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్శిటీలో నిర్వహించిన 100వ ఇంటర్ యూనివర్శిటీ బాక్సింగ్ కాంపిటీషన్‌లో మైక్ బాక్సింగ్ క్లబ్‌కు చెందిన వై.వినయ్ 90 ప్లస్ కేజీల్లో బంగారు మెడల్‌ను సాధించడంతో సంపంగి శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్‌లో జరిగే పోటీల్లో గెలుపొంది పతకాలను సాధించాలని, పంజాబ్‌లో జరగబోయే ఆల్ ఇండియా యూనివర్శిటీ గేమ్స్‌లో బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మైక్ బాక్సింగ్ క్లబ్ హెడ్ కోచ్ హరీష్, కోచ్ దినేష్, చిత్రానంద్ తదితరులు పాల్గొన్నారు.


వినయ్‌ను అభినందిస్తున్న సంపంగి శ్రీనివాస్

యెర్నిమాంబకు రూ.18.1 లక్షల ఆదాయం

జ్ఞానాపురం, నవంబరు 13 (ఆంధ్రజోతి) : యెర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబరు 22 నుంచి గురువారం వరకు 52 రోజులకు సంబంధించి హుండీల ద్వారా అమ్మవారికి రూ.18,10,681లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి డీవీఎస్ సురేష్‌బాబా తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్, దేవదాయ ధర్మాదాయశాఖ కార్యాలయం తరపున కార్యనిర్వహణాధికారుల పర్యవేక్షణలో, శ్రీహరి సేవా సంఘం, గోపాలపట్నం వారు లెక్కించగా, ఆలయ ధర్మకర్తలు, పోలీసులు పర్యవేక్షించారు.


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

జనసేన బలోపేతానికి కృషి చేయాలి

అక్కయ్యపాలెం, నవంబరు 13 (ఆంధ్రజోతి) : జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ 26వ వార్డు అధ్యక్షుడు బండి కనకరాజు కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. రామకృష్ణానగర్‌లోని ఓ హోటల్‌లో జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వార్డులోని ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. సమావేశంలో జనసేన నాయకులు బోడసింగి శ్రీధర్, నాగరాజు, సంపత్ మోహన్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కనకరాజు

త్రుటిలో తప్పిన ప్రమాదం

- కేజీహెచ్‌లో కూలిన మైక్రోబయాలజీ విభాగం భవనం సన్ షేడ్
- ఆరు వాహనాలు ధ్వంసం - రాత్రి వేళ సంఘటన


కూలిపోయిన సన్ షేడ్

మహారాణిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కేజీహెచ్‌లో రోగులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. బుధవారం అర్ధరాత్రి తరువాత మైక్రో బయాలజీ విభాగం భవనం సన్ షేడ్ నేలకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పార్కింగ్ చేసి ఉన్న ఆరు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి.మైక్రో బయాలజీ విభాగం భవనం పూర్తిగా శిథిలమైంది. అందులోనే ఆ విభాగం వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి సమీపంలో సీఎస్ఆర్ బిల్డింగ్ ఉండడంతో నిత్యం ఆ రహదారి రద్దీగా ఉంటుంది. మైక్రో బయాలజీ భవ నం వద్దే పలువురు వాహనాలు పార్కింగ్ చేస్తుంటారు.అలాగే అనేక మంది అక్కడ నిల్చొని ఉంటారు. రాత్రి వేళ సన్ షేడ్ కూలడం వల్ల అక్కడ ఎవ రూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గతంలో కూడా ఇటువంటి సంఘటనే జరిగినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా భవనం పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

శరవేగంగా నగర అభివృద్ధి

మహారాణిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విశాఖ నగరానికి అంతర్జాతీయ సంస్థలు వెల్లువలా వస్తున్నాయని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన దసపల్లా హిల్స్ కైలాస మెట్ట మీద కోనే ఎలివేటర్ ఇండియా నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ దక్షిణభారత్‌లో విశాఖ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అన్నారు. కూటమి పాలనలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు అనేక ప్రముఖ ఐటీ సంస్థలు వచ్చాయని తెలిపారు,

15, 16వ తేదీల్లో ఆదివాసీల రాజ్యాంగ హక్కులు, రక్షణపై సదస్సు

డాబాగార్డెన్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 15, 16వ తేదీల్లో బిర్సాముండా 151వ జయంతి పురస్కరించుకుని ఆదివాసీల రాజ్యాంగ హక్కులు - రక్షణ, అమలుపై సదస్సు నిర్వహించనున్నట్టు ఆదివాసీ సమన్వయ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే లకె రాజారావు తెలిపారు. గురువారం ఆయన ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంవీపీ కాలనీలోని గిరిజన భవన్‌లో ఈ సదస్సు జరుగుతుందని చెప్పారు.

జోడుగుళ్లపాలెం తీరంలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాక్షినగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డు పరిధిలోని జోడుగుళ్లపాలెం, తెన్నేటీ పార్కు సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..తెన్నేటీ పార్కు సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా బోరిగుమ్మ మండలానికి చెందిన కలిశెట్టి వినోద్‌కుమార్‌గా ప్రాథమికంగా గుర్తించారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఆయన స్వగ్రామానికి వెళ్లి, అక్కడి నుంచి నగరానికి వచ్చి తీరంలో ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు. ఈమేరకు మృతుడి భార్యకి సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రాష్ట్రస్థాయి విలువిద్య టోర్నీకి ఉమ్మడి విశాఖ జట్టు

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల మహిళా విలువిద్య చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి విశాఖ జట్టు సభ్యులను గురువారం ప్రకటించారు. విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నీలో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ రౌండ్ ఈవెంట్లలో ఉమ్మడి విశాఖ నుంచి 17 మంది ప్రాతినిధ్యం వహించనున్నట్టు ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. పురుషుల విభాగంలో బైరాగినాయుడు, హర్షవర్ధన్, యశ్వంత్‌నాయుడు, గణేష్ మణిరత్నం, సాంబశివ, మోహిత్ సాయి, దేశయ్య, సంతోష్,రాహుల్, ప్రణీత్‌కుమార్, ప్రశాంతరెడ్డి హరీశ్‌చంద్ర, పూర్వ రాథోడ్, భాస్కర్.... , మహిళల కేటగిరిల సాయిమనస్వి, మోహిత, హర్షిత,సాహితీరత్న పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొంటున్న అర్చర్లు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికకావాలని సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు పి. సూర్యనారాయణరెడ్డి, పి. సత్యనారాయణ ఆకాంక్షించారు.


జట్టు సభ్యులతో సంఘం ప్రధాన కార్యదర్శి నిశాంత్

అదృశ్యమైన వ్యక్తి.. శవమై తేలాడు

భీమునిపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని నల్లివీధిలో నివాసం ఉంటున్న టైలర్ కొయ్య రాజమోహన్ (65) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గురువారం ఉదయం తిమ్మాపురం తీరంలో మృతదేహం ఉండడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని స్థానిక సీహెచ్‌సీకి తరలించి, మార్చురీలో భద్రపరిచారు. రాజమోహన్ భార్య, పిల్లలు, బంధువులకు మృతదేహాన్ని చూపించడంతో వారు గుర్తించారు. కాగా రాజమోహన్ సోమవారం ఉదయం తన గదిలోకి వెళ్లి పడుకుంటానని చెప్పాడు. కొంత సమయం తర్వాత కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లి చూడగా లేరు. బయటకు వెళ్లారేమోనని భావించారు. రెండు రోజులైనా కనిపించకపోవడంతో అతని భార్య లలిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయి, వచ్చేస్తుంటారని, కొన్నేళ్ల క్రితం తమ కుమార్తెకు రోడ్డు ప్రమాదం జరిగిందని నాటి నుంచి మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనేపథ్యంలో తిమ్మాపురం తీరంలో శవమై కనిపించడంతో అనుమానాలు తలెత్తుతున్నాయి.


రాజమోహన్ (ఫైల్)

రోడ్డుకు అడ్డంగా భవన నిర్మాణ సామగ్రి

సీతమ్మధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నక్కవానిపాలెం నుంచి మద్దిలపాలెం వెళ్లే రహదారి మధ్యలో కొందరు భవన నిర్మాణ సామగ్రి వేయడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పాదచారులు వెళ్లడానికి కూడా అవకాశం వీల్లేకుండా రోడ్డు మొత్తం నిర్మాణ సామగ్రితో నింపేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


రహదారి మధ్యలో అడ్డంగా వేసిన పిక్క

రోడ్డా... పార్కింగ్ స్టాండా?!


48ఏ బస్‌రూట్‌లో నిలిపి ఉంచిన ప్రైవేటు వాహనాలు

మాధవధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మాధవధారలో 48ఏ ఆర్టీసీ బస్సులు తిరిగే 60 అడుగుల ప్రధాన రహదారిని కొందరు వాహనదారులు పార్కింగ్ స్టాండ్‌గా మార్చేస్తున్నారు. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న విద్యా సంస్థల వద్ద ప్రతి స్కూల్ బస్సు రోడ్డుపైనే నిలిపి ఉంచుతున్నారు. మాధవధార విద్యుత్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ కాలనీ ఎదుట రోడ్డు మలుపులో వాహనాలకు పార్కింగ్ ఇబ్బందికరంగా ఉంటోంది. స్కూల్ వ్యాన్లు, బస్సులు నిలిపి ఉంచడంతో ప్రధాన రహదారి పార్కింగ్ స్టాండ్‌ను తలపిస్తోంది. వీటికి తోడు లాజిస్టిక్ వ్యాపారాలు నిర్వహించేవారు రోజులో అత్యధిక సమయం సరుకు లోడింగ్, అన్‌లోడింగ్‌తో వాహనాలు ఆపేసి రోడ్డును ఆక్రమిస్తున్నారు. కొత్త అపార్ట్‌మెంట్ల యజమానులు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నా వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో బాటసారులకు ఇక్కట్లు తప్పడం లేదు.

పెట్టుబడుల సదస్సుకు సర్వం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

ఎటు చూసినా భాగస్వామ్య సదస్సు కోలాహలం కనిపిస్తోంది. సదస్సుకు ముందు ఒకరోజు ముందు నోవాటెల్ వేదికలో 35 ఒప్పందాలు జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మొత్తం రూ.3.65 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలపై సంతకాలు చేశారు. వీటిలో రూ.2.65 లక్షల కోట్లు కేవలం ఇంధన రంగంలోనివే. వీటి ద్వారా 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కాగా రెండ ురోజుల సదస్సు జరిగే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం ఎనిమిది హాళ్లు ఏర్పాట్లుచేశారు. హాలు-5లో ప్రధాన వేదికపై ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నది. సదస్సుకు సుమారు 2,500 మంది ప్రతినిధులు హాజరవుతారు. అతిథులకు 700 కార్లు వినియోగిస్తున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి హోటళ్ల వరకు వారిని తీసుకురావడానికి 14 బస్సులు ఏర్పాటుచేశారు. అతిథుల కోసం 1,200 గదులను ముందుగానే సిద్ధం చేశారు. అయితే ఈ సంఖ్య రెండు వేలకు పెరిగిందని చెబుతున్నారు. కొందరి కోరిక మేరకు హోమ్‌స్టేలో బస ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొనేందుకు కొంతమంది పారిశ్రామిక దిగ్గజాలు ఇప్పటికే నగరానికి చేరుకోగా, మరికొందరు శుక్రవారం రానున్నారు.

రీజియన్ అభివృద్ధికి న్యూ విజన్

... 5వ పేజీ తరువాయి

2032 నాటికి రీజియన్ తలసరి ఆదాయం 7,400 డాలర్లు, 2047 నాటికి 42 వేల నుంచి 44 వేల డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అభివృద్ధికి ఏడు హబ్‌లు

రీజియన్ అభివృద్ధి కోసం మొత్తం ఏడు హబ్‌లను తయారుచేయాలని గుర్తించారు. వస్తువుల ఉత్పత్తి, ఐటీ, ఏఐ ఇన్నోవేషన్, గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్, పర్యాటకం, హెల్త్, అర్బన్ హౌసింగ్, మౌలిక వసతుల కల్పలో స్వావలంబన సాధించేలా హబ్‌లు పనిచేయనున్నాయి. మొత్తం ఆరు పోర్టులు, 12 మేజర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాంతాలను ఏర్పాటుచేస్తారు. రీజియన్‌లో 18 వ్యవసాయాభివృద్ధి ప్రాంతాలు, ప్రపంచస్థాయి నర్సరీలు, ఐదు ఫిషింగ్ హార్బర్లు, గుడ్లు ఉత్పత్తి కేంద్రాలు వస్తాయి. భోగాపురంలో ఏరో సిటీ, ఐఐఎం సమీపంలో ఎడ్యుకేషన్ స్కిల్ కేంద్రం, ఆనందపురంలో ఐటీ డేటా సెంటర్, విజయనగరంలో కేబుల్ ల్యాండ్ స్టేషన్, కాపులుప్పాడలో ఐటీ, జీసీసీ సెంటర్లు, మధురవాడలో ఐటీ పార్కు, 13 చోట్ల పర్యాటక కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. మూలపేటలో పారిశ్రామిక నగరం, శ్రీకాకుళంలో కొబ్బరి, జీడి తోటల పెంపకం, అనకాపల్లిలో అల్యూమినియం, గ్రీన్ హైడ్రోజన్, క్లీన్ టెక్ మ్యానుఫ్యాక్చరింగ్, బల్క్‌డ్రగ్ సిటీ, ఏటికొప్పాక కల్చరల్ విలేజ్, కాకినాడ, యానాంలో రివర్ క్రూయిజ్, కాకినాడలో గేట్‌వే పోర్టు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కాఫీ, జీడి తోటల పెంపకంపై ఫోకస్ పెడతారు.

అంచనాలకు మించి పెట్టుబడులు

... 5వ పేజీ తరువాయి

కంపెనీలు వస్తున్నందున విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిని ఇటు శ్రీకాకుళం, అటు కోనసీమ వరకూ విస్తరిస్తున్నామన్నారు. ఈ రీజియన్ ఆర్థికంగా పురోగతి సాధించే క్రమంలో వసతులు అంతేస్థాయిలో పెంచుకోవాలన్నారు. రీజియన్ అభివృద్ధిలో భాగంగా అనకాపల్లి జిల్లా నుంచి విజయనగరం మీదుగా శ్రీకాకుళం జిల్లా వరకై అవుటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించామని, దీనిపై మరింత సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. అవుటర్ రింగ్‌రోడ్డులో భాగంగా చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. మాడుగుల, చోడవరం ప్రాంతంలో ఒక సెజ్ ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రతిపాదించామన్నారు. పారిశ్రామికంగా ఆ రెండు అసెంబ్లీ సెగ్మెంట్‌లు అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

విశాఖ, పరిసరాల్లో అనేక పరిశ్రమలు రానుండడంతో పెద్దఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని, తద్వారా ఆర్థిక వృద్ధిరేటు పెరుగుతుందన్నారు. ఈ విషయాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులపై ఉందని చంద్రబాబునాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్న వేళ...ప్రజలకు ప్రతి విషయం చెప్పాలని, అప్పుడు మీ కేరీర్‌లో ఇదో ల్యాండ్‌మార్క్ అవుతుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు చెప్పడం ద్వారా వారితో అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. ముఖ్య మంత్రితో సమావేశమైన వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, కోండ్రు మురళి, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.ప్రణవ్‌గోపాల్, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, తదితరులు ఉన్నారు.

సదస్సుకు మూడంచెల భద్రత

... 5వ పేజీ తరువాయి

అధికారుల పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహిస్తారు.

భారీగా బలగాలు

సదస్సు భద్రత కోసం డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా పర్యవేక్షణలో సీపీ శంఖబ్రతబాగ్చి ఆధ్వర్యంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లు, మరో ఎనిమిది మంది అదనపు ఎస్పీలు, 32 మంది డీఎస్పీలు, 89 మంది సీఐలు, 192 మంది ఎస్‌ఐలు, సుమారు రెండు వేల మంది ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులతో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఏర్పాట్లు పరిశీలించిన డీజీపీ

ప్రాంగణంలోని ప్రధాన వేదిక, ఇతర సమావేశ హాళ్లు, ప్రతినిధుల క్యాబిన్‌లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఎగ్జిబిషన్ హాల్‌తోపాటు కమాండ్ కంట్రోల్‌రూమ్, పార్కింగ్ ప్రాంతాలను డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా గురువారం పరిశీలించారు. ప్రాంగణంలో ఒక త్రెడ్ డ్రోన్‌తో పాటు 15 డ్రోన్ కెమెరాలు, 155 సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామని, సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి వేదిక వద్దకు చేరుకునేలా ప్రత్యేక యాప్‌ను రూపొందించామని సీపీ శంఖబ్రతబాగ్చి డీజీపీకి వివరించారు. నగరంలోని అన్నిహోటళ్లు, లాడ్జిలు, రిసార్టులు, గెస్ట్‌హౌస్‌లలో నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని, కీలక ప్రాంతాల్లో పోలీస్ పికెట్‌లు ఏర్పాటుచేశామన్నారు. ప్రతినిధులు ప్రాంగణానికి వచ్చిపోయే మార్గాల్లో ప్రతి కదలిక కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు 'అస్త్రం' యాప్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. సదస్సు రెండు రోజులు భద్రతా పరంగా ఎలాంటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీపీకి డీజీపీ సూచించారు.

భవిష్యత్తు సిటీగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

ఎంతో శ్రమించామన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించిందన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌తో పాటు ప్రపంచంలో ప్రముఖ సంస్థలన్నీ విశాఖలో తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయని, యువతకు ఉద్యోగావకాశాలు మరింత మెరుగవుతాయన్నారు.

పారిశ్రామికీకరణ దిశగా...

అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నమో అంటే నాయుడు, మోదీ అనేలా డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్‌లా దూసుకుపోతోందన్నారు. ఎన్నికల్లో తనకంటే ఎక్కువ మెజారిటీ వచ్చిన నేతలు వేదికపైనే ఉన్నారని, పార్లమెంట్ పరంగా ఎంపీ భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారని, 2019 ఎన్నికల్లో ఏపీలో ఓటమి చూసిన విశాఖ ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టారని, వారి అభిమానానికి తగ్గట్టుగా అభివద్ధి చేసి చూపిస్తామన్నారు.

అన్ని రంగాల్లో అగ్రపథం

అన్ని రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌ను ఎలా తీర్చిదిద్దారో రాష్ట్రాన్ని కూడా నూతన శకం వైపు నడిపిస్తారన్నారు. వచ్చే ఏడాదికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని, దీంతో ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తుందన్నారు.

లోకేశ్ అవిరళ కృషి: ఎంపీ శ్రీభరత్

విశాఖకు అనేక పారిశ్రామిక, ఐటీ సంస్థలు రావడంలో మంత్రి లోకేశ్ కృషి చాలా ఉందని, ఆయన కష్టంతో ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలు లభించడం ఆనందించదగిన విషయమని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోందని, గూగుల్ లాంటి దిగ్గజ సంస్థను తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేశ్‌కే సాధ్యమయిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మిట్ పెట్టి అప్పడాల హబ్, మటన్ మార్టులు, చేపల దుకాణాలు తీసుకువస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ ఐటీ సంస్థలు వస్తున్నాయన్నారు.

మంత్రికి ఐటీ సంస్థల కృతజ్ఞతలు

గత ప్రభుత్వంలో రావాల్సిన ఇంటెన్సివ్‌లను చెల్లించడంలో మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషించారని, ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఐటీ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. విశాఖలో ఐటీ రంగం లోకేశ్ కృషితో అగ్రపథాన దూసుకుపోతుందనే నమ్మకం కలుగుతోందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ చైర్మన్ వరప్రసాదరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, డబ్ల్యూటీసీ డైరెక్టర్ వంశీకృష్ణ, స్థానిక నాయకులు, ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీజీపీకి స్వాగతం పలికిన డీఐజీ



డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను స్వాగతం పలుకుతున్న డీఐజీ గోపినాథ్ జెట్టి

మద్దిలపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సీఐఐ భాగస్వామ్య సదస్సు భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణకు గురువారం నగరానికి వచ్చిన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు విశాఖ రేంజ్ డీ ఐజీ గోపినాథ్ జెట్టి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సదస్సు భద్రతా ఏర్పాట్లను డీజీపీకి వివరించారు. సదస్సు నిర్వహణ, బందోబస్తు, తనిఖీలు, ఇతర చర్యలపై చర్చించారు.

సంపత్ వినాయగర్‌ను దర్శించుకున్న వీఎంఆర్డీఏ కమిషనర్



తేజ్‌భరత్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో ప్రసాదరావు

సిరిపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వీఎంఆర్డీఏ కమిషనర్‌గా నియమితులైన తేజ్ భరత్ గురువారం సంపత్ వినాయగర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈవో ప్రసాదరావు, అర్చకులు స్వాగతంపలికారు. వినాయకుడికి ప్రత్యేక అర్చన, పూజలు చేసిన అనంతరం వేదాశీర్వాదం, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

రైళ్లలో చోరీలకు పాల్పడిన నిందితుడి అరెస్టు

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన దొంగతనం ఘటనపై జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ లక్కోజు ఉదయ్‌భాస్కర్, కానిస్టేబుల్స్ జి.దుర్గాప్రసాద్, టీజే వర్మ, బి.మహేశ్, తెర్లి శంకరావు బృందం ముమ్మర దర్యాప్తు చేపట్టి, అనకాపల్లికి చెందిన ముత్యాల సింహాద్రి అలియాస్ పండును పట్టుకుని అతడి వద్ద నుంచి రూ.22 వేల విలువైన 61 మొబైల్ ఫోన్లు, రూ.68 వేలును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

సినిమా గైడ్

- **కాంత** : మెలోడి, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీకన్య-2 (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), ఎస్.వి.సి. సీతారామయ్య (పరవాడ).
- **జిగ్రీస్** : జగదాంబ
- **శివ, రన్నింగ్ మాన్** : శారదా
- **దే దే ప్యార్ దే** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : శ్రీవెంకటేశ్వర, కిన్నెర (మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రెండ్** : శ్రీకన్య, లీలామహల్, కిన్నెర (మద్దిలపాలెం), ఊర్వశి (కంచర పాలెం), మోహిని (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి).
- **మాస్ జాతర** : నరసింహ (గోపాలపట్నం), కన్య (గాజువాక).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 36, వంకాయలు (తెలుపు) 54, వంకాయలు (నలుపు) 66, బెండకాయలు 58, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 54, బీరకాయలు 56, ఆనపకాయ 42, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 26, క్యారెట్ 58, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 72, అల్లం (పాతది) 64, బరబాటి 50, ముల్లంగి 40, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 60, దోస కాయలు 42, వెల్లుల్లి (పెద్దవి) 60, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 32, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 30, చిలగడదుంపలు 36, కంద 46, దేముడుచిక్కుడు 74, గోరు చిక్కుడు 42, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	595
విజయనగరం	599
శ్రీకాకుళం	599

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	107
లైవ్ ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

సదస్సు కోసం ఏయూ ప్రాంగణం బహు సుందరం

- 40 దేశాల నుంచి విచ్చేసే వ్యాపార దిగ్గజాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

మద్దిలపాలెం,నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వ్యాపార వైభవానికి వన్నె తెచ్చే విధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం సిద్ధమైంది. రోడ్లు పార్కులను మైమరిపించే మొక్కల పచ్చదనంతో కొత్తదనాన్ని సంతరించుకున్నాయి. విద్యుద్దీపాల అలంకరణతో కనువిందు చేస్తున్నాయి. సదస్సుల కోసం ఫైవ్‌స్టార్ హోటల్స్‌కు దీటుగా కాన్ఫరెన్స్ హాల్స్‌తో ప్రాంగణం ముస్తాబైంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భాగస్వామ్య పెట్టుబడుల సదస్సు ముఖ్య ప్రాంగణమైన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం కొత్త శోభను సంతరించుకొంది. రోడ్డుకు ఇరువైపులా అందమైన మొక్కలు, రంగులతో నూతన శోభతో ఉట్టిపడుతోంది. 14, 15వ తేదీల్లో ఇక్కడ సదస్సులు నిర్వహించడంతో అత్యంత ఏయూను సుందరంగా తీర్చిదిద్దారు. 40 దేశాల నుంచి హాజరయ్యే పారిశ్రామిక దిగ్గజాల కోసం ఫైవ్‌స్టార్ హోటల్స్ రేంజ్‌లో ఏర్పాట్లు చేశారు. వేలమంది కూర్చోనేందుగా వీలుగా అధునాతన హంగులతో కాన్ఫరెన్స్ హాల్స్ రూపొందించారు. వేదిక వద్ద అతిపెద్ద ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేశారు. ప్రతినిధుల విశ్రాంతి కోసం పరిశుభ్రమైన వసతి సదుపాయాలు సమకూర్చారు. సదస్సుకు హాజరయ్యే వారికోసం ప్రయాణ సదుపాయంలో భాగంగా కార్‌పార్కింగ్ సిద్ధం చేశారు. ఏయూ హెలీపాడ్ ఎదురుగా ప్రభుత్వ అధికారులు, సదస్సుకు ఎదురుగా ఉన్న కొత్త మైదానంలో డెలిగేట్స్ వినియోగించే కార్ల పార్కింగ్ ఏర్పాటు చేశారు. సీఐఐ సదస్సు ప్రాంగణానికి మద్దిలపాలెం, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డుల మీదుగా ప్రవేశాలు కల్పించారు. మద్దిలపాలెం నుంచి డెలిగేట్స్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు నుంచి ప్రోటోకాల్స్ వాహనాలకు ప్రవేశాన్ని నిర్ణయించారు. కాగా, ఈ సదస్సుకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరంతర పోలీస్ నిఘా, పోలీస్ ఉన్నతాధికారులు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో సదస్సుకు పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకున్నారు.



వందల కార్ల పార్కింగ్‌కు వీలుగా రూపొందించిన విశాల మైదానాలు

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఏపీ

- సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం
- గత 18 నెలల్లో రూ.9 లక్షల కోట్లు పెట్టుబడులు, 8 లక్షల ఉద్యోగాలు
- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



సీఐఐ సదస్సు ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి

మద్దిలపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తోందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. ఏయూలోని సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలోని ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రానికి సీఐఐ సదస్సుకు ముందు, ఆ తర్వాత అనే రీతిలో అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెళ్లిపోయిన పరిశ్రమలు సైతం వెనక్కి వస్తున్నాయని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషితో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. సుమారు రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సమావేశాలకు ముందే కంపెనీల భూమి పూజలు జరుగుతున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి పెద్ద సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రూ.9 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

రాష్ట్రంలో ఇప్పుడు ప్రారంభించిన ఇళ్లకు కేంద్ర నిధులు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం మధ్యలో వదిలేసిన ఇళ్లను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మరి కొద్ది రోజుల్లో రెండో విడత ఇళ్లకు గృహప్రవేశం చేస్తామని వెల్లడించారు.

పర్యాటక కేంద్రంగా విశాఖ

- మంత్రి కందుల దుర్గేశ్



మ్యూజియంలో మంత్రి దుర్గేశ్, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

సిరిపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పర్యాటకానికి చిరునామాగా మారిన విశాఖను సందర్శకులు మెచ్చేలా అభివృద్ధి చేస్తామని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. నగరంలోని టీయూ 142 యుద్ధ విమాన మ్యూజియంలో ఏర్పాటుచేసిన మాయా వరల్డ్ , హెలికాప్టర్ మ్యూజియంను గురువారం సందర్శించారు. పర్యాటకులను ఆకర్షించేలా అందుబాటులోకి తీసుకొచ్చామని, కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు శివరాత్రికి సిద్ధమవుతుందని, దేశంలోనే పొడవైన గ్లాస్ బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విశాఖను పర్యాటకం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు వీఎంఆర్డీఏ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ప్రణవ్ గోపాల్ వివరించారు. అనంతరం మంత్రి దుర్గేశ్‌ను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయానికి ప్రముఖుల తాకిడి



మెక్సికో మంత్రి హెచ్ఈ మిస్టర్ ఎసాపు గార్జా



ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు దంపతులు



స్పైస్ రాకెట్ సీఈవో ఎవ్గే కోవెన్

సింహాచలం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరగనున్న సీఐఐ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన దేశ, విదేశాల ప్రముఖులు గురువారం సింహాచలం వరాహలక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు దంపతులు, మెక్సికో దేశ ఆర్థిక శాఖమంత్రి హెచ్ఈ మిస్టర్ ఎసాపు గార్జా, అంతర్జాతీయ వ్యాఖ్యాత, స్పైస్ రాకెట్ సీఈవో ఎవ్గేకోవెన్, తదితరులకు డిప్యూటీ ఈవో సింగం రాధ స్వాగతించారు. కప్పస్తంభ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకులు ప్రత్యే కపూజలు చేశారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలు, అధి కారులు శేషవస్త్రాలు,ప్రసాదాలను అంద జేశారు.

పోలీస్, సీఆర్పీఎఫ్ పరస్పర సహకారంతో బలోపేతం



సీఆర్పీఎఫ్ ఐజీ విపుల్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఐజీ గోపినాథ్ జెట్టి

మద్దిలపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) బక్కన్నపాలెంలోని 234 బెటాలియన్ క్యాంప్‌లో గురువారం సీఆర్పీఎఫ్ ఐజీ విపుల్‌కుమార్‌ను విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు ఉన్నతాధికారులు వామపక్ష తీవ్రవాదం పరిస్థితులు, భద్రతా చర్యలు, సంయుక్త ఆపరేషన్ల సమన్వయం, సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



నేతలతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

వెంకోజీపాలెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరువయ్యేలా నూతనంగా ఎన్నికైన టీడీపీ వార్డుకమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచించారు. గురువారం కొత్త వెంకోజీపాలెంలోని వుడా కల్యాణ మండపంలో నూతన కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ ప్రజా సమస్యలను మరింత లోతుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే సదుద్దేశంతోనే వార్డులోని వివిధ కమిటీలను నియమించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా తమ కార్యకలాపాలను నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీలతో ఎమ్మెల్యే పార్టీకి కట్టుబడి ఉంటామని, సమాజాభివృద్ధికి కృషి చేస్తామని, అవినీతికి తావివ్వమని వంటి అంశాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీలు, అనుబంధ కమిటీలు, నామినేషన్ పదవులు పొందిన వారికి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీటీడీ విశాఖ సలహాదారు చోడే వెంకట పట్టాభిరామ్ ,రాష్ట్ర నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బొట్టా వెంకటరమణ, 15, 18 వార్డుల కార్పొరేటర్లు అప్పారి శ్రీవిద్య, గొలగాని మంగవేణి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, తూర్పు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి, మాజీ కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్స్ ఇంచార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలిరోజు 18 ప్లీనరీలు...

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : భాగస్వామ్య సదస్సు తొలిరోజు 18 ప్లీనరీలు నిర్వహిస్తారు. ఐదో హాల్‌లోని ప్రధాన వేదిక నుంచి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉదయం 8.30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అదే వేదికపై సీఎం చంద్రబాబు కీనోట్ ప్రసంగం చేస్తారు.

ఉదయం 11.30 - 12.45 గం.లు: నాలుగు ప్లీనరీలు జరుగుతాయి. హాల్ నంబర్-2, హాల్ నంబర్ -4లో 'సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం-కొత్త జియో-ఆర్థిక వ్యవస్థలో దిశానిర్దేశం' అనే అంశంపై జరిగే ప్లీనరీలో సీఐఐ అధ్యక్షుడు, మోడరేటర్ రాజీవ్‌మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొంటారు. హాల్ నంబర్-1, 4లో 'ఆలోచనలను ప్రపంచ ప్రభావంగా మార్చడం-సమగ్రత, స్థిరమైన ఆవిష్కరణను వేగవంతం చేయడం' అంశంపై నిర్వహించే రెండో ప్లీనరీలో ఐటీ మంత్రి నారా లోకేశ్ పాల్గొంటారు. హాల్ నంబర్-3, 4లో జరిగే ప్లీనరీలో 'రష్యా-భారత్ భవిష్యత్తు సహకారం' అనే అంశంపై రష్యన్ ఫెడరేషన్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఉపమంత్రి ఆలెక్సీ గ్రూజెవ్ కీలక ప్రసంగం చేస్తారు. హాల్ నంబర్-5లో కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌తో స్టాండ్‌ఎలోన్ సెషన్ జరుగుతుంది.

మధ్యాహ్నం 1.45 - 2.30 గం.లు : నాలుగు ప్లీనరీలు జరుగుతాయి. హాల్‌నంబర్-5లో 'వికసిత్ భారత్ కోసం ఏఐ- ఎనిమిది శాతం స్థిర వృద్ధికి మార్గసూచిక' అనే అంశంపై నిర్వహించే ప్లీనరీ-3లో ముఖ్యమంత్రి చంద్రబాబు, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే పాల్గొంటారు. హాల్ నంబర్ 2, 4లో 'వృద్ధి, అవకాశాలు, సహకారంపై పెట్టుబడిదారుల దృష్టికోణం' అనే అంశంపై ఐటీ మంత్రి లోకేశ్ అధ్యక్షతన ఆ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మోడరేటర్‌గా ప్లీనరీ జరుగుతుంది.

హాల్‌నంబర్-1, 4లో 'విజన్ 2047: భారత్ భవిష్యత్తుకు రూపం ఇస్తున్న యువత' అనే అంశంపై జరిగే ప్లీనరీలో మంత్రి లోకేశ్, సంజీవ్‌గోయంకా గ్రూప్ వైస్ చైర్మన్ శశ్వత్‌గోయంకా పాల్గొంటారు. హాల్‌నంబర్-3, 4లో 'జపాన్-భారత్ సహకారం' అనే అంశంపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జపాన్ రాయబారి ఓనో కైఇచి కీలక ప్రసంగం చేస్తారు. మధ్యాహ్నం 1.30 నుంచి 2.45 గంటల వరకు హాల్‌నంబర్-3,4లో 'జపాన్‌తో సాంకేతిక భాగస్వామ్యం' అనే అంశంపై మంత్రి టీజీ భరత్, జపాన్ రాయబారి ఓనో కేఇచి సంయుక్తంగా కీలక ప్రసంగం చేస్తారు.

మధ్యాహ్నం 2.45 - 3.30 గం.లు: హాల్ నంబర్-5లో 'వృద్ధికి ద్వారం వాణిజ్యం, పెట్టుబడులు అవసరం' అనే అంశంపై జరిగే ప్లీనరీలో యూనెస్కాప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్మిడా సల్సియా అలిస్జహ్బానా, మయన్మార్ వాణిజ్యశాఖ ఉపమంత్రి మిన్‌మిన్, కాంబోడియా వాణిజ్యశాఖ ఉపమంత్రి వినిన్‌మిన్, ఇండోనేషియా అధ్యక్షుడు టెట్ప్యుయావాటానాబే పాల్గొంటారు. హాల్‌నంబర్-1, 4లో 'ఆంధ్రప్రదేశ్-రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష, డ్రోన్ల రంగాల్లో వ్యూహాత్మక కేంద్రంగా అభివృద్ధి, ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు సాగే ప్రయాణం' అనే అంశంపై మంత్రి టీజీ భరత్, ఇస్రో సలహాదారు డాక్టర్ ఎస్.సోమనాథ్ పాల్గొంటారు. హాల్‌నంబర్-3, 4లో 'వికసిత్ భారత్ కోసం ఏఐ, జినోమిక్స్ వినియోగం' అనే అంశంపై డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనోమ్ గెబ్రెయేసస్ వర్చువల్‌గా పాల్గొంటారు.

మధ్యాహ్నం 3.45 - 4.30 గం.లు: హాల్ నంబర్-5లో 'బహుపక్షీయతను బలపరిచే చర్చ: నమ్మకం, భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధి' అనే అంశంపై సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ ప్రసంగిస్తారు.

సాయంత్రం 4.45 - 5.30 గం.లు : హాల్ నంబర్-2, 4లో కంట్రీసెషన్ జరుగుతుంది. హాల్‌నంబర్1లో 'ప్రపంచ మార్పుల మధ్య ఆవిష్కరణ, అధునాతన పదార్థాలు, సెమీ కండక్టర్లు, కీలక ఖనిజాల్లో అవకాశాలు' అనే అంశంపై వెనెజువెలా గనుల మంత్రి హెక్టార్ జోస్ సిల్వాహెర్నాండెజ్, మొజాంబిక్ ట్రేడ్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ అంటోనియో గ్రిస్పోస్ పాల్గొని ప్రసంగిస్తారు.

సాయంత్రం 6.45 - 7.30 గం.లు : హాల్ నంబర్-5లో 'చర్చ సంభాషణగా మారేచోట: భారతదేశంలోని టైర్-2 నగరాల్లో ఐటీ, జీసీసీ అవకాశాలు' అనే అంశంపై ఐటీ మంత్రి లోకేశ్ అధ్యక్షతన ప్లీనరీ జరుగుతుంది.

హాల్ నంబర్-2,4లో 'బహుళ ధ్రువ ప్రపంచంలో ఆర్థిక ప్రయోజనాలను భద్రపరచడం' అనే అంశంపై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక ప్రసంగం చేస్తారు.

హాల్ నంబర్-3,4లో 'సింగపూర్, ఆంధ్రప్రదేశ్: నేటి సవాళ్లను ఎదుర్కొంటూ రేపటి అవకాశాలను అన్వేషిస్తూ...' అనే అంశంపై జరిగే ప్లీనరీలో సింగపూర్ పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులు పాల్గొంటారు.

కాగా, తొలిరోజు సదస్సు ముగిసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి హోటల్ రాడిసన్ బ్లూ హోటల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

'బాబు' బ్రాండ్ ఇమేజ్‌తో పెట్టుబడుల వెల్లువ

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



సైకత శిల్పాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా, తదితరులు

సాగర్‌నగర్ నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులువెల్లువలా వస్తున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ .... గూగుల్ డేటా సెంటర్‌లను స్వాగతిస్తూ రుషికొండ బీచ్‌లో రూపొందించిన సైకత శిల్పాన్ని గురువారం సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రంలోని పరిశ్రమలను జగన్ తరిమేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక అంతర్జాతీయ సంస్థలు లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు రావడం శుభసూచకమన్నారు. సీఐఐ సమ్మిట్‌లో పది లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరగనున్నాయని అనేకమంది పెట్టుబడిదారులుతమ ఒప్పంద ప్రతిపాదనలకు సమ్మిట్‌లో చోటు కల్పించాలని ఇప్పటికీ కోరుతున్నారన్నారు. విశాఖకు వచ్చే పరిశ్రమల్లో అత్యధిక శాతం భీమిలి నియోజకవర్గంలోనే ఏర్పాటు కావడంపై ఆనందరం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్, సీఐఐ సమ్మిట్ కాన్సెప్ట్‌తో సైకత శిల్పాన్ని రూపొందించిన కళాకారుడు అప్పలనరసింహాన్ని గంటా అభినందించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, జిల్లా టూరిజం అధికారి మాధవి, కల్యాణి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, గాడు చిన్నకుమారి, పిల్లా వెంకటరావు, నాగోతి సత్యనారాయణ, కె.అచ్యుతరావు, శాఖరి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తుది దశకు ఆలిండియా పోస్టల్ టీటీ టోర్నీ

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత పోస్టల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ టోర్నీ చివరి దశకు చేరింది. ఎస్ 3 స్పోర్ట్సు ఎరీనాలో గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఆకాశ్‌నాథ్ (వెస్ట్ బెంగాల్) 4-0 స్కోరుతో భుమిన్ (గుజరాత్)పై, కౌశిక్ పుఖాన్ (వెస్ట్ బెంగాల్) 4-1 స్కోరుతో రాజ్‌కుమార్ (తమిళనాడు)పై, ఇల్‌సయ్యద్ హుస్సేన్ (అసోం) 4-0 స్కోరుతో సునీల్ సిక్రి (పంజాబ్)పై పవన్ కుమార్ (తెలంగాణ) 4-0 స్కోరుతో మెహతా (రాజస్థాన్)పై గెలుపొంది సెమీస్‌కు చేరారు.

మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో శైలు నూర్‌బాషా (ఆంధ్ర) 4-0 స్కోరుతో అనుపరథ్ (తెలంగాణ)పై, అభినవ్ రమేష్ (తమిళనాడు) 4-0 స్కోరుతో సంగీత (వెస్ట్ బెంగాల్)పై, పౌలమి దాస్ (వెస్ట్ బెంగాల్) 4-0 స్కోరుతో రంజి (పంజాబ్)పై, సయని బోస్ (వెస్ట్ బెంగాల్) 4-0 స్కోరుతో సోనాలి జోషిపై విజయం సాధించి సెమీస్‌కు ప్రవేశించారు.

కాగా, వెటరన్ విభాగంలో జె.రాజ్‌కుమార్ (తమిళనాడు) విన్నర్‌గా జి.రమేష్‌కుమార్ (తెలంగాణా) రన్నరప్‌గా నిలిచారు. పురుషుల డబుల్స్‌లో ఆకాశ్‌నాథ్-సౌరవ్ (వెస్ట్ బెంగాల్) విన్నర్‌గా పవన్-ఉమేష్ (తెలంగాణ) రన్నరప్‌గా నిలిచారు. మహిళల డబుల్స్‌లో సయని-సంగీత (వెస్ట్ బెంగాల్), శైలు నూర్‌బాష-శ్రీలక్ష్మి(ఆంధ్ర)... మిక్స్‌డ్ డబుల్స్‌లో వీవీ వాలందివ్య గోయల్ (గుజరాత్), పౌలమిదాస్-ఆకాశ్ (వెస్ట్ బెంగాల్) విన్నర్, రన్నరప్ స్థానాలను సాధించారు.

స్కూబా డైవింగ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు



స్కూబా డైవింగ్‌కు సిద్ధమైన క్యాడెట్లు

సిరిపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : డిఫెన్స్ ఎన్‌సీసీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్కూబా డైవింగ్ సాహస కోర్సులో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు గురువారం విశాఖలో శిక్షణ సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 102 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నేవీ యూనిట్ కమాండర్ గౌరవ్ మిశ్రా మాట్లాడుతూ సాహసంతో కూడిన డైవింగ్ శిక్షణకు యువత ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. స్కూబా డైవింగ్ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, సవాల్‌తో కూడిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనేది నేర్చుకోవచ్చన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు సాయుధ దళాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ నేవీ మెడికల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ ఎ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు మరిచారా!

» మొంథా తుఫాన్ సమయంలో కుంగిన జాతీయ రహదారి
» హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న అధికారులు



గురుద్వార్ కూడలి సమీపంలో కుంగిన రహదారి

సీతంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరానికే ప్రధాన కూడలి గురుద్వార్ సమీపంలో జాతీయ రహదారి ముంథా తుఫాన్ సమయంలో కుంగిపోయింది. అయితే అప్పటికప్పుడు స్టాపర్స్ పెట్టి కుంగిన ప్రాంతంలో ప్రత్యేక వలయాన్ని ఏర్పాటు చేసి అటు వైపు వాహనాలు వెళ్లకుండా అప్రమత్తం చేసేలా హెచ్చరిస్తూ ప్రకటనలు ఏర్పాటు చేశారు. కానీ ఎలాంటి మరమ్మతులు నిర్వహించలేదు.

జాతీయ రహదారిపై రోజూ కొన్ని వేలాది చిన్న, పెద్ద వాహనాలు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో భారీ లోడుతో లారీలు వేగంగా ప్రయాణిస్తుంటాయి. ఇటువంటి జాతీయ రహదారిపై కుంగిపోయిన రోడ్డును ఇప్పటి వరకూ మరమ్మత్తులు చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చని వాహనదారులు, స్థానికులు మండిపడుతున్నారు. ఒకవేళ రాత్రి పూట రెండు వాహనాలు వేగంగా పక్కపక్కనే వస్తే కుంగిపోయిన రహదారిలో పడి ప్రమాదం సంభవించే పరిస్థితి ఉందని, కుంగిపోయిన జాతీయ రహదారిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మలు చేయాలని అంతా కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించండి

» తహసీల్దార్‌కు 51వ వార్డు కార్పొరేటర్ వెంకటరమణ వినతి


డెప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్

మాధవధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) ; జీవీఎంసీ 51వ వార్డు పరిధి 48ఏ చివరి బస్టాప్ సమీపంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డును ఎదురుగా ఉన్న 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ బుధవారం స్థానిక కార్పొరేటర్ ఆర్. వెంకటరమణ గోపాలపట్నం అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనధికార కంటైనర్ బడ్డీలు అమర్చిన స్థలంలో ఈ మేరకు వీఆర్వో, సచివాలయ సిబ్బంది ఆక్రమణల్ని తొలగించి, ప్రభుత్వ భూమిగా పేర్కొంటు హెచ్చరిక బోర్డు అమర్చార. తిరిగి వెంటనే ఓ ప్రైవేటు వ్యక్తి ఈ స్థలంలో ప్రభుత్వ భూమి బోర్డుని తొలగించి, ప్రహరీ నిర్మాణం చేపట్టి, కరెంటు మీటరు కూడా ఏర్పాటు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై 51వ వార్డు కార్పొరేటర్ గురువారం అర్బన్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు సువర్ణబాయిని కలిసి ఫిర్యాదు చేశారు. ల్యాండ్ గ్రామింగ్ యాక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవానికి గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2018లో ఇక్కడి స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి, అప్పటి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళా మండలి కార్యాలయానికి శంకుస్థాపన కూడా చేసినట్టు స్థానిక వుడా కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. గతంలో వీరు కూడా తహసీల్దారు, జిల్లా కలెక్టరు కార్యాలయాలకు ఫిర్యాదు చేసినా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకోలేదని కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ భూమిలో ఉన్న విద్యుత్ మీటరు అడ్రస్ కంచరపాలెంలో ఓ స్లమ్ ఏరియాకి చెందినదిగా గుర్తించినట్టు తెలిపారు.

రీజియన్ అభివృద్ధికి న్యూ విజన్

... 5వ పేజీ తరువాయి

2032 నాటికి రీజియన్ తలసరి ఆదాయం 7,400 డాలర్లు, 2047 నాటికి 42 వేల నుంచి 44 వేల డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అభివృద్ధికి ఏడు హబ్‌లు

రీజియన్ అభివృద్ధి కోసం మొత్తం ఏడు హబ్‌లను తయారుచేయాలని గుర్తించారు. వస్తువుల ఉత్పత్తి, ఐటీ, ఏఐ ఇన్నోవేషన్, గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్, పర్యాటకం, హెల్త్, అర్బన్ హౌసింగ్, మౌలిక వసతుల కల్పలో స్వావలంబన సాధించేలా హబ్‌లు పనిచేయనున్నాయి. మొత్తం ఆరు పోర్టులు, 12 మేజర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాంతాలను ఏర్పాటుచేస్తారు. రీజియన్‌లో 18 వ్యవసాయాభివృద్ధి ప్రాంతాలు, ప్రపంచస్థాయి నర్సరీలు, ఐదు ఫిషింగ్ హార్బర్లు, గుడ్ల ఉత్పత్తి కేంద్రాలు వస్తాయి. భోగాపురంలో ఏరో సిటీ, ఐఐఎం సమీపంలో ఎడ్యుకేషన్ స్కిల్ కేంద్రం, ఆనందపురంలో ఐటీ డేటా సెంటర్, విజయనగరంలో కేబుల్ ల్యాండ్ స్టేషన్, కాపులుప్పాడలో ఐటీ, జీసీసీ సెంటర్లు, మధురవాడలో ఐటీ పార్కు, 13 చోట్ల పర్యాటక కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. మూలపేటలో పారిశ్రామిక నగరం, శ్రీకాకుళంలో కొబ్బరి, జీడి తోటల పెంపకం, అనకాపల్లిలో అల్యూమినియం, గ్రీన్ హైడ్రోజన్, క్లీన్ టెక్ మ్యానుఫ్యాక్చరింగ్, బల్క్‌డ్రగ్ సిటీ, ఏటికొప్పాక కల్చరల్ విలేజ్, కాకినాడ, యానాంలో రివర్ క్రూయిజ్, కాకినాడలో గేట్‌వే పోర్టు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కాఫీ, జీడి తోటల పెంపకంపై ఫోకస్ పెడతారు.

స్విమ్మింగ్‌లో ప్రీతికి స్వర్ణ, రజత పతకాలు


ప్రీతిని అభినందిస్తున్న బుల్లయ్య కళాశాల యాజమాన్య ప్రతినిధులు

విశాఖపట్నం స్పోర్ట్స్/ సీతమ్మధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి మహిళల అండర్-19 స్విమ్మింగ్ టోర్నీలో బుల్లయ్య కళాశాలలో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి.ప్రీతి రెండు స్వర్ణ, ఒక రజత పతకం సాధించింది. ఆక్వా స్పోర్ట్సు కాంప్లెక్సులో జరిగిన ఈ టోర్నీలో 100 మీ., 50 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్న ప్రీతి... 200 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో రజత పతకం సాధించి త్వరలో ఢిల్లీలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి మధుకుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ బీఆర్ఎస్ లక్ష్మణరెడ్డి తదితరులు ప్రీతిని అభినందించి జాతీయ టోర్నీ కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

సేఫ్టీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంచరపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర సాంకేతి విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రమణ తెలిపారు. కెమికల్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రియల్ సేఫ్టీ, కెమికల్ సేఫ్టీ అంశాల్లో శిక్షణ అందించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ కెమికల్ కళాశాల నుంచి దరఖాస్తులు తీసుకుని అందజేయాలని సూచించారు. దరఖాస్తులతో పాటు అభ్యర్థులు అర్హతలు, అనుభవం తదితర అంశాలను పేర్కొనాల్సి ఉంటుంది. దరఖాస్తుల అందిన ప్రాధాన్యతా క్రమంలో కొద్దీ సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రమణ తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మురళీనగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) ; స్థానిక ప్రభుత్వ పిల్లల, మహిళా శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రోజువారీ ప్రత్యేక కార్యక్రమాలతో వారం రోజుల పాటు గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రాధాన్యాన్ని చాటి చెప్పేలా వారోత్సవాలను నిర్వహించనున్నట్టు గ్రంథాలయాధికారి వై.పద్మజ తెలిపారు. 14న జాతీయ పతాకావిష్కరణ అనంతరం బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి నిర్వహించనున్నారు. 15న పుస్తక ప్రదర్శన, 16న చిత్రలేఖనం 17న వక్తృత్వ పోటీల నిర్వహణ తదితర కార్యక్రమాలతో గ్రంథాలయాలపై బాలలు, విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. 20వ తేదీన వారోత్సవాల ముగింపు రోజున పోటీల్లో విజేతలైన బాలలకు బహుమతుల ప్రదానం చేపడతామని గ్రంథాలయాధికారి తెలిపారు.

బాక్సింగ్‌లో స్వర్ణ పతక విజేతకు అభినందనలు


వినయ్‌ను అభినందిస్తున్న సంపంగి శ్రీనివాస్

సీతంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పతకాలు సాధించిన క్రీడకారులను అభినందించి ప్రోత్సహించనప్పుడే వారిలో కృషి పట్టుదల పెరుగుతుందని షైక్ బాక్సింగ్ క్లబ్ స్పాన్సర్ సంపంగి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్శిటీలో నిర్వహించిన 100వ ఇంటర్ యూనివర్శిటీ బాక్సింగ్ కాంపిటీషన్‌లో షైక్ బాక్సింగ్ క్లబ్‌కు చెందిన వై.వినయ్ 90 ప్లస్ కేజీల్లో బంగారు మెడల్‌ను సాధించడంతో సంపంగి శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్‌లో జరిగే పోటీల్లో గెలుపొంది పతకాలను సాధించాలని, పంజాబ్‌లో జరగబోయే ఆల్ ఇండియా యూనివర్శిటీ గేమ్స్‌లో బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షైక్ బాక్సింగ్ క్లబ్ హెడ్ కోచ్ హరీష్, కోచ్ దీనేష్, చిత్రానంద్ తదితరులు పాల్గొన్నారు.

అంచనాలకు మించి పెట్టుబడులు

... 5వ పేజీ తరువాయి

కంపెనీలు వస్తున్నందున విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిని ఇటు శ్రీకాకుళం, అటు కోనసీమ వరకూ విస్తరిస్తున్నామన్నారు. ఈ రీజియన్ ఆర్థికంగా పురోగతి సాధించే క్రమంలో వసతులు అంతేస్థాయిలో పెంచుకోవాలన్నారు. రీజియన్ అభివృద్ధిలో భాగంగా అనకాపల్లి జిల్లా నుంచి విజయనగరం మీదుగా శ్రీకాకుళం జిల్లా వరకై అవుటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించామని, దీనిపై మరింత సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. అవుటర్ రింగ్‌రోడ్డులో భాగంగా చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. మాడుగుల, చోడవరం ప్రాంతంలో ఒక సెజ్ ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రతిపాదించామన్నారు. పారిశ్రామికంగా ఆ రెండు అసెంబ్లీ సెగ్మెంట్‌లు అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

విశాఖ, పరిసరాల్లో అనేక పరిశ్రమలు రానుండడంతో పెద్దఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని, తద్వారా ఆర్థిక వృద్ధిరేటు పెరుగుతుందన్నారు. ఈ విషయాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులపై ఉందని చంద్రబాబునాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్న వేళ...ప్రజలకు ప్రతి విషయం చెప్పాలని, అప్పుడు మీ కేరీర్‌లో ఇదో ల్యాండ్‌మార్క్ అవుతుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు చెప్పడం ద్వారా వారితో అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. ముఖ్య మంత్రితో సమావేశమైన వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, కోండ్రు మురళి, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.ప్రణవ్‌గోపాల్, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, తదితరులు ఉన్నారు.

యెర్నిమాంబకు రూ.18.1 లక్షల ఆదాయం


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

జ్ఞానాపురం, నవంబరు 13 (ఆంధ్రజోతి) : యెర్ని మాంబ అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబరు 22 నుంచి గురువారం వరకు 52 రోజులకు సంబంధించి హుండీల ద్వారా అమ్మవారికి రూ.18,10,681లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి డీవీఎస్ సురేష్‌బాబా తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్, దేవదాయ ధర్మదాయశాఖ కార్యాలయం తరపున కార్యనిర్వహణాధికారుల పర్యవేక్షణలో, శ్రీహరి సేవా సంఘం, గోపాలపట్నం వారు లెక్కించగా, ఆలయ ధర్మకర్తలు, పోలీసులు పర్యవేక్షించారు.

జనసేన బలోపేతానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న కనకరాజు

అక్కయ్యపాలెం, నవంబరు 13 (ఆంధ్రజోతి) : జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ 26వ వార్డు అధ్యక్షుడు బండి కనకరాజు కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. రామకృష్ణానగర్‌లోని ఓ హోటల్‌లో జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయా వార్డులోని ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. సమావేశంలో జనసేన నాయకులు బోడసింగి శ్రీధర్, నాగరాజు, సంపత్ మోహన్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు మూడంచెల భద్రత

... 5వ పేజీ తరువాయి

అధికారుల పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహిస్తారు.

భారీగా బలగాలు

సదస్సు భద్రత కోసం డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా పర్యవేక్షణలో సీపీ శంఖబ్రతబాగ్చి ఆధ్వర్యంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లు, మరో ఎనిమిది మంది అదనపు ఎస్పీలు, 32 మంది డీఎస్పీలు, 89 మంది సీఐలు, 192 మంది ఎస్ఐలు, సుమారు రెండు వేల మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులతో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఏర్పాట్లు పరిశీలించిన డీజీపీ

ప్రాంగణంలోని ప్రధాన వేదిక, ఇతర సమావేశ హాళ్లు, ప్రతినిధుల క్యాబిన్‌లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఎగ్జిబిషన్ హాల్‌తోపాటు కమాండ్ కంట్రోల్‌రూమ్, పార్కింగ్ ప్రాంతాలను డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా గురువారం పరిశీలించారు. ప్రాంగణంలో ఒక ట్రెడ్ డ్రోన్‌తో పాటు 15 డ్రోన్ కెమెరాలు, 155 సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామని, సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి వేదిక వద్దకు చేరుకునేలా ప్రత్యేక యాప్‌ను రూపొందించామని సీపీ శంఖబ్రతబాగ్చి డీజీపీకి వివరించారు. నగరంలోని అన్నిహోటళ్లు, లాడ్జీలు, రిసార్టులు, గెస్ట్‌హౌస్‌లలో నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని, కీలక ప్రాంతాల్లో పోలీస్ పికెట్‌లు ఏర్పాటుచేశామన్నారు. ప్రతినిధులు ప్రాంగణానికి వచ్చిపోయే మార్గాల్లో ప్రతి కదలిక కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు 'అస్త్రం' యాప్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. సదస్సు రెండు రోజులు భద్రతా పరంగా ఎలాంటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీపీకి డీజీపీ సూచించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

» కేజీహెచ్‌లో కూలిన మైక్రోబయాలజీ విభాగం భవనం సన్ షేడ్
» ఆరు వాహనాలు ధ్వంసం - రాత్రి వేళ సంఘటన


కూలిపోయిన సన్ షేడ్

మహారాణిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కేజీహెచ్‌లో రోగులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. బుధవారం అర్ధరాత్రి తరువాత మైక్రో బయాలజీ విభాగం భవనం సన్ షేడ్ నేలకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పార్కింగ్ చేసి ఉన్న ఆరు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి.మైక్రో బయాలజీ విభాగం భవనం పూర్తిగా శిథిలమైంది. అందులోనే ఆ విభాగం వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి సమీపంలో సీఎస్ఆర్ బిల్డింగ్ ఉండడంతో నిత్యం ఆ రహదారి రద్దీగా ఉంటుంది. మైక్రో బయాలజీ భవ నం వద్దే పలువురు వాహనాలు పార్కింగ్ చేస్తుంటారు.అలాగే అనేక మంది అక్కడ నిల్చొని ఉంటారు. రాత్రి వేళ సన్ షేడ్ కూలడం వల్ల అక్కడ ఎవ రూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గతంలో కూడా ఇటువంటి సంఘటనే జరిగినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా భవనం పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి విలువిద్య టోర్నీకి ఉమ్మడి విశాఖ జట్టు


జట్టు సభ్యులతో సంఘం ప్రధాన కార్యదర్శి విశాంత్

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల మహిళా విలువిద్య చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి విశాఖ జట్టు సభ్యులను గురువారం ప్రకటించారు. విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నీలో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ రౌండ్ ఈవెంట్లలో ఉమ్మడి విశాఖ నుంచి 17 మంది ప్రాతినిధ్యం వహించనున్నట్టు ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. పురుషుల విభాగంలో బైరాగినాయుడు, హర్షవర్ధన్, యశ్వంత్‌నాయుడు, గణేష్ మణిరత్నం, సాంబశివ, మోహిత్ సాయి, దేశయ్య, సంతోష్,రాహుల్, ప్రణీత్‌కుమార్, ప్రశాంతరెడ్డి హరీశ్‌చంద్ర, పూర్వ రాథోడ్, భాస్కర్.... , మహిళల కేటగిరిల సాయిమనస్వి, మోహిత, హర్షిత,సాహితీరత్న పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొంటున్న అర్చర్లు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికకావాలని సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు వి. సూర్యనారాయణరెడ్డి, పి. సత్యనారాయణ ఆకాంక్షించారు.

శరవేగంగా నగర అభివృద్ధి

మహారాణిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విశాఖ నగరానికి అంతర్జాతీయ సంస్థలు వెల్లువలా వస్తున్నాయని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన దసపల్లా హిల్స్ కైలాస మెట్ట మీద కోనే ఎలివేటర్ ఇండియా నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ దక్షిణభారత్‌లో విశాఖ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అన్నారు. కూటమి పాలనలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు అనేక ప్రముఖ ఐటీ సంస్థలు వచ్చాయని తెలిపారు,

అదృశ్యమైన వ్యక్తి.. శవమై తేలాడు


రాజమోహన్ (ఫైల్)

భీమునిపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని నల్లివీధిలో నివాసం ఉంటున్న బైలర్ కొయ్య రాజమోహన్ (65) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గురువారం ఉదయం తిమ్మాపురం తీరంలో మృతదేహం ఉండడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహన్ని స్థానిక సీహెచ్‌సీకి తరలించి, మార్చురీలో భద్రపరిచారు. రాజమోహన్ భార్య, పిల్లలు, బంధువులకు మృతదేహాన్ని చూపించడంతో వారు గుర్తించారు. కాగా రాజమోహన్ సోమవారం ఉదయం తన గదిలోకి వెళ్లి పడుకుంటానని చెప్పాడు. కొంత సమయం తర్వాత కుటుంబ సభ్యులు లోపలికి వెళ్లి చూడగా లేరు. బయటకు వెళ్లారేమోనని భావించారు. రెండు రోజులైనా కనిపించకపోవడంతో అతని భార్య లలిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయి, వచ్చేస్తుంటారని, కొన్నేళ్ల క్రితం తమ కుమార్తెకు రోడ్డు ప్రమాదం జరిగిందని నాటి నుంచి మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనేపథ్యంలో తిమ్మాపురం తీరంలో శవమై కనిపించడంతో అనుమానాలు తలెత్తుతున్నాయి.

రోడ్డుకు అడ్డంగా భవన నిర్మాణ సామగ్రి

సీతమ్మధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నక్కవానిపాలెం నుంచి మద్దిలపాలెం వెళ్లే రహదారి మధ్యలో కొందరు భవన నిర్మాణ సామగ్రి వేయడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పాదచారులు వెళ్లడానికి కూడా అవకాశం వీల్లేకుండా రోడ్డు మొత్తం నిర్మాణ సామగ్రితో నింపేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


రహదారి మధ్యలో అడ్డంగా వేసిన పిక్క

భవిష్యత్తు సిటీగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

ఎంతో శ్రమించామన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించిందన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌తో పాటు ప్రపంచంలో ప్రముఖ సంస్థలన్నీ విశాఖలో తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయని, యువతకు ఉద్యోగావకాశాలు మరింత మెరుగవుతాయన్నారు.

పారిశ్రామికీకరణ దిశగా...

అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నమో అంటే నాయుడు, మోదీ అనేలా డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్‌లా దూసుకుపోతోందన్నారు. ఎన్నికల్లో తనకంటే ఎక్కువ మెజారిటీ వచ్చిన నేతలు వేదికపైనే ఉన్నారని, పార్లమెంట్ పరంగా ఎంపీ భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారని, 2019 ఎన్నికల్లో ఏపీలో ఓటమి చూసిన విశాఖ ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టారని, వారి అభిమానానికి తగ్గట్టుగా అభివద్ధి చేసి చూపిస్తామన్నారు.

అన్ని రంగాల్లో అగ్రపథం

అన్ని రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌ను ఎలా తీర్చిదిద్దారో రాష్ట్రాన్ని కూడా నూతన శకం వైపు నడిపిస్తారన్నారు. వచ్చే ఏడాదికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని, దీంతో ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తుందన్నారు.

లోకేశ్ అవిరళ కృషి: ఎంపీ శ్రీభరత్

విశాఖకు అనేక పారిశ్రామిక, ఐటీ సంస్థలు రావడంలో మంత్రి లోకేశ్ కృషి చాలా ఉందని, ఆయన కష్టంతో ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలు లభించడం ఆనందించదగిన విషయమని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోందని, గూగుల్ లాంటి దిగ్గజ సంస్థను తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేశ్‌కే సాధ్యమయిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మిట్ పెట్టి అప్పడాల హబ్, మటన్ మార్టులు, చేపల దుకాణాలు తీసుకువస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ ఐటీ సంస్థలు వస్తున్నాయన్నారు.

మంత్రికి ఐటీ సంస్థల కృతజ్ఞతలు

గత ప్రభుత్వంలో రావాల్సిన ఇంటెన్సివ్‌లను చెల్లించడంలో మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషించారని, ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఐటీ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. విశాఖలో ఐటీ రంగం లోకేశ్ కృషితో అగ్రపథాన దూసుకుపోతుందనే నమ్మకం కలుగుతోందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ చైర్మన్ వరప్రసాదరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, డబ్ల్యూటీసీ డైరెక్టర్ వంశీకృష్ణ, స్థానిక నాయకులు, ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

15, 16వ తేదీల్లో ఆదివాసీల రాజ్యాంగ హక్కులు, రక్షణపై సదస్సు

డాబాగార్డెన్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 15, 16వ తేదీల్లో బిర్సాముండా 151వ జయంతి పురస్కరించుకుని ఆదివాసీల రాజ్యాంగ హక్కులు - రక్షణ, అమలుపై సదస్సు నిర్వహించనున్నట్టు ఆదివాసీ సమన్వయ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే లకె రాజారావు తెలిపారు. గురువారం ఆయన ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంవీపీ కాలనీలోని గిరిజన భవన్‌లో ఈ సదస్సు జరుగుతుందని చెప్పారు.

రోడ్డా... పార్కింగ్ స్టాండా?!


48ఏ బస్‌రూట్‌లో నిలిపి ఉంచిన ప్రైవేటు వాహనాలు

మాధవధార, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మాధవధారలో 48ఏ ఆర్టీసీ బస్సులు తిరిగే 60 అడుగుల ప్రధాన రహదారిని కొందరు వాహనదారులు పార్కింగ్ స్టాండ్‌గా మార్చేస్తున్నారు. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న విద్యా సంస్థల వద్ద ప్రతి స్కూల్ బస్సు రోడ్డుపైనే నిలిపి ఉంచుతున్నారు. మాధవధార విద్యుత్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ కాలనీ ఎదుట రోడ్డు మలుపులో వాహనాలకు పార్కింగ్ ఇబ్బందికరంగా ఉంటోంది. స్కూల్ వ్యాన్లు, బస్సులు నిలిపి ఉంచడంతో ప్రధాన రహదారి పార్కింగ్ స్టాండ్‌ను తలపిస్తోంది. వీటికి తోడు లాజిస్టిక్ వ్యాపారాలు నిర్వహించేవారు రోజులో అత్యధిక సమయం సరుకు లోడింగ్, అన్‌లోడింగ్‌తో వాహనాలు ఆపేసి రోడ్డును ఆక్రమిస్తున్నారు. కొత్త అపార్ట్‌మెంట్ల యజమానులు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నా వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో బాటసారులకు ఇక్కట్లు తప్పడం లేదు.

పెట్టుబడుల సదస్సుకు సర్వం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

ఎటు చూసినా భాగస్వామ్య సదస్సు కోలాహలం కనిపిస్తోంది. సదస్సుకు ముందు ఒకరోజు ముందు నోవాటెల్ వేదికలో 35 ఒప్పందాలు జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మొత్తం రూ.3.65 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలపై సంతకాలు చేశారు. వీటిలో రూ.2.65 లక్షల కోట్లు కేవలం ఇంధన రంగంలోనివే. వీటి ద్వారా 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కాగా రెండ ురోజుల సదస్సు జరిగే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం ఎనిమిది హాళ్లు ఏర్పాట్లుచేశారు. హాలు-5లో ప్రధాన వేదికపై ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నది. సదస్సుకు సుమారు 2,500 మంది ప్రతినిధులు హాజరవుతారు. అతిథులకు 700 కార్లు వినియోగిస్తున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి హోటళ్ల వరకు వారిని తీసుకురావడానికి 14 బస్సులు ఏర్పాటుచేశారు. అతిథుల కోసం 1,200 గదులను ముందుగానే సిద్ధం చేశారు. అయితే ఈ సంఖ్య రెండు వేలకు పెరిగిందని చెబుతున్నారు. కొందరి కోరిక మేరకు హోమ్‌స్టేలో బస ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొనేందుకు కొంతమంది పారిశ్రామిక దిగ్గజాలు ఇప్పటికే నగరానికి చేరుకోగా, మరికొందరు శుక్రవారం రానున్నారు.

జోడుగుళ్లపాలెం తీరంలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాక్షినగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డు పరిధిలోని జోడుగుళ్లపాలెం, తెన్నేటీ పార్కు సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..తెన్నేటీ పార్కు సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా బోరిగుమ్మ మండలానికి చెందిన కలిశెట్టి వినోద్‌కుమార్‌గా ప్రాథమికంగా గుర్తించారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఆయన స్వగ్రామానికి వెళ్లి, అక్కడి నుంచి నగరానికి వచ్చి తీరంలో ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు. ఈమేరకు మృతుడి భార్యకి సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

బాబాకు పూజలు

అగనంపూడి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి షిర్డీసాయి బాబా ఆలయంలో స్వామివారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

శ్రీవారి వెండి ఖడ్గం తయారీకి రూ. లక్ష విరాళం

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బాలాజీ దివ్యక్షేత్రంలో శ్రీవారికి వెండి ఖడ్గం తయారు చేసేందుకు షీలానగర్‌కు చెందిన అడుసుమల్లి గోపీకృష్ణ, నీలాదేవి దంపతులు, వెంకటరత్న రూ.1లక్షను విరాళాన్ని గురువారం ఆలయ పాలకమండలి సభ్యులకు అందజేశారు.

ఘనంగా తిరుప్పావడ సేవ



తిరుప్పావడ సేవలో భక్తులు

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మూడో గురువారం సందర్భంగా షీలానగర్ బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీవారి తిరుప్పావడ సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. నలభై కేజీల పులిహోరను రాసులగా పోసి స్వామివారి ఆకృతిలో అలంకరించి దానిపై పూలు, పండ్లు అమర్చి నైవేద్యంగా సమర్పించారు.

ఎస్సీ, ఎస్టీ సంఘాల సదస్సు

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ సభ్యులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, ఇందుకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని స్టీల్‌ప్లాంట్ జీఎం(ఎంఎం) టి.గౌతమ్ అన్నారు. ప్లాంట్ హెచ్‌ఆర్‌డీ భవనంలో గురువారం 'వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హబ్ ద్వారా అందుతున్న ప్రయోజనాలను అందిపుచ్చుకుని ఉత్తమ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి పలువురికి ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేషనల్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ వి.సురేశ్‌బాబు పలు అంశాలపై ప్రసంగించారు. ఎంఎస్‌ఎంఈ నుంచి 2013లో జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ ఏర్పాటు చేసి కేంద్రం అందజేస్తున్న పథకాలు, సబ్సిడీలు, స్కీమ్‌లు తదితర అంశాలను వివరించారు.

సినిమా గైడ్

- **కాంత** : మెలోడి, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), కామేశ్వరి(మద్దిలపాలెం), శ్రీకన్య-2 (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), ఎస్.వి.సి. సీతారామయ్య (పరవాడ).
- **జిగ్రీస్** : జగదాంబ
- **శివ, రన్నింగ్ మాన్** : శారదా
- **దే దే ప్యార్ దే** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : శ్రీవెంకటేశ్వర, కిన్నెర (మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రెండ్** : శ్రీకన్య లీలామహల్, కిన్నెర (మద్దిలపాలెం), ఊర్వశి (కంచరపాలెం), మోహిని (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి).
- **మాస్ జాతర** : నరసింహ (గోపాలపట్నం), కన్య (గాజువాక).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 36, వంకాయలు (తెలుపు) 54, వంకాయలు (నలుపు) 66, బెండకాయలు 58, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 54, బీరకాయలు 56, ఆనపకాయ 42, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 26, క్యారెట్ 58, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 72, అల్లం (పాతది) 64, బర బాటి 50, ముల్లంగి 40, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 60, దోస కాయలు 42, వెల్లుల్లి (పెద్దవి) 60, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 32, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 24, చేమ దుంపలు 30, చిలగడదుంపలు 36, కంద 46, దేముడు చిక్కుడు 74, గోరు చి క్కుడు 42, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 200, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికా య 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	595
విజయనగరం	599
శ్రీకాకుళం	599

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	107
లైవ్ ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గంగ వరహాలకు వార్డు అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేస్తున్న గండి బాబ్జీ

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

» రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టాలి
» నూతన కమిటీల ప్రమాణ స్వీకారంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, కార్యకర్తలకు పార్టీ అండ ఉంటుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక పార్టీ కార్యాలయంలో గురువారం వివిధ కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణకు మారుపేరుగా టీడీపీ నిలుస్తోందని, కార్యకర్తలు క్రమశిక్షణతో ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. విశాఖను విశ్వనగరంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని పేర్కొన్నారు. సంపదను సృష్టించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఉన్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ విషపూరి రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ చేస్తున్న రాజకీయాలను, విష ప్రచారాలను కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. అందరూ సంతోషంగా జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బొండా జగన్, మొల్లి ముత్యాలనాయుడు, పల్లా శ్రీనివాస్, నరసింహపాత్రుడు, రాజాన రామారావు, నల్లూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కూర్మన్నపాలెం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కార్యకర్తల చిరునవ్వే టీడీపీ లక్ష్యమని టీడీపీ 86 వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ అన్నారు. వార్డు నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సందర్భంగా తమ అర్హతకు తగిన పదవులు కేటాయించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు పలువురు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. 87, 88వ వార్డు నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు.

టీడీపీ 77వ వార్డు అధ్యక్షుడిగా మంత్రి రవి

ఉక్కుటౌన్‌షిప్: టీడీపీ 77వ వార్డు అధ్యక్షుడిగా మంత్రి రవి నియమితులైయారు. పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జీ మంత్రి రవికి నియామక పత్రాలను అందజేశారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా చుక్కా వెంకన్న, ఉపాధ్యక్షుడిగా సర్వారే ఆలంను నియమించారు. ఈ సందర్భంగా వారు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

వేపగుంటలో..

వేపగుంట: జీవీఎంసీ 93వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా గంగ వరహాలు నిమితులైయారు. సబ్బవరంలో జరిగిన ప్రమాణ స్వీకార సభలో ఆ నియమక పత్రాలను రూరల్ అధ్యక్షుడు గండిబాబ్జీ, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పరిశీలకుడు కోరాడ రాజబాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి కన్నా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

94, 95 వార్డులు అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

పెందుర్తి: జీవీఎంసీ 94 వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా చీర అప్పలరాజు నియమితులైయారు. పురుషోత్తపురానికి చెందిన చీర అప్పలరాజును నియమిస్తూ టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే 95వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా చీమలాపల్లికి చెందిన అయితి ఎర్నిబాబును నియమించారు. గురువారం సబ్బవరంలో జరిగిన కార్యక్రమంలో అప్పలరాజు, ఎర్నిబాబులను టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ ప్రమాణ స్వీకారం చేయించారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా కునుగంటి కనకరాజు నియమితులయ్యారు. ఈమేరకు టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు.

బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాతయ్యపాలెంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త పెద్దింటి లక్ష్మినారాయణ కుటుంబసభ్యులకు కార్యకర్త సహాయ నిధి కింద రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ పూర్తి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఇన్‌చార్జి ప్రసాదుల శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు అలమండ రాజు, నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న పల్లా

మండలం ఏర్పాటు చేయాలని వినతి

అగనంపూడి: అగనంపూడి, పరిసర ప్రాంత గ్రామాలను కలిపి ప్రత్యేక రెవెన్యూ మండలంగా కేటాయించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగనంపూడి కేంద్రంగా మండలం ఏర్పాటు చేస్తే ప్రజలకు అన్ని సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే తలారివానిపాలెం రైల్వే ట్రాక్ వద్ద ఉన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వరలక్ష్మి, టీడీపీ 85వ వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

జగన్నాథుడి రథం షెడ్డు ప్రారంభం

స్థానిక జగన్నాథ ఆలయం వద్ద స్వామివారి రథం ఏర్పాటుకు నిర్మించిన షెడ్డును టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్డు లేకపోవడంతో ఎన్నో ఏళ్లగా రథాన్ని పందిరిలో ఉంచాల్సి వచ్చేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని షెడ్డు నిర్మాణానికి కార్పొరేషన్ నిధులు వెచ్చించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆలయ ఈవో పద్మావతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

తొలిరోజు 18 ప్లీనరీలు

విశాఖపట్నం నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): భాగస్వామ్య సదస్సు తొలిరోజు 18 ప్లీనరీలు నిర్వహిస్తారు. ఐదో హాల్‌లోని ప్రధాన వేదిక నుంచి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉదయం 8.30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అదే వేదికపై సీఎం చంద్రబాబు కీనోట్ ప్రసంగం చేస్తారు.

ఉదయం 11.30 - 12.45 గం.లు: నాలుగు ప్లీనరీలు జరుగుతాయి. హాల్ నంబర్-2, హాల్ నంబర్-4లో 'సాంకేతికత, నమ్మకం, వాణిజ్యం-కొత్త జియో-ఆర్థిక వ్యవస్థలో దిశానిర్దేశం' అనే అంశంపై జరిగే ప్లీనరీలో సీఐఐ అధ్యక్షుడు, మోడరేటర్ రాజీవ్‌మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొంటారు. హాల్‌నంబర్-1, 4లో 'ఆలోచనలను ప్రపంచ ప్రభావంగా మార్చడం-సమగ్రత, స్థిరమైన ఆవిష్కరణను వేగవంతం చేయడం' అంశంపై నిర్వహించే రెండో ప్లీనరీలో ఐటీ మంత్రి నారా లోకేశ్ పాల్గొంటారు. హాల్ నంబర్-3, 4లో జరిగే ప్లీనరీలో 'రష్యా-భారత్ భవిష్యత్తు సహకారం' అనే అంశంపై రష్యన్ ఫెడరేషన్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఉప మంత్రి అలెక్సీ గ్రూజెవ్ కీలక ప్రసంగం చేస్తారు. హాల్ నంబర్-5లో కేంద్ర మంత్రి పీయూశ్‌గోయల్‌తో స్టాండ్ ఎలోన్ సెషన్ జరుగుతుంది.

మధ్యాహ్నం 1.45 - 2.30 గం.లు : నాలుగు ప్లీనరీలు జరుగుతాయి. హాల్‌నంబర్-5లో 'వికసిత్ భారత్ కోసం ఏఐ- ఎనిమిది శాతం స్థిర వృద్ధికి మార్గసూచిక అనే అంశంపై నిర్వహించే ప్లీనరీ-3లో ముఖ్యమంత్రి చంద్రబాబు, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గేబ్రెండే పాల్గొంటారు. హాల్ నంబర్ 2, 4లో 'వృద్ధి, అవకాశాలు, సహకారంపై పెట్టుబడిదారుల దృక్పికోణం' అనే అంశంపై ఐటీ మంత్రి లోకేశ్ అధ్యక్షతన ఆ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మోడరేటర్‌గా ప్లీనరీ జరుగుతుంది. హాల్‌నంబర్-1, 4లో 'విజన్ 2047: భారత్ భవిష్యత్తుకు రూపం ఇస్తున్న యువత' అనే అంశంపై జరిగే ప్లీనరీలో మంత్రి లోకేశ్, సంజీవ్ గోయంకా గ్రూప్ వైస్ చైర్మన్ శశ్వత్‌గోయంకా పాల్గొంటారు. హాల్‌నంబర్-3, 4లో 'జపాన్-భారత్ సహకారం' అనే అంశంపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జపాన్ రాయబారి ఓనో కైఇచి కీలక ప్రసంగం చేస్తారు. మధ్యాహ్నం 1.30 నుంచి 2.45 గంటల వరకు హాల్‌నంబర్-3,4లో 'జపాన్‌తో సాంకేతిక భాగస్వామ్యం' అనే అంశంపై మంత్రి టీజీ భరత్, జపాన్ రాయబారి ఓనో కేఇచి సంయుక్తంగా కీలక ప్రసంగం చేస్తారు.

మధ్యాహ్నం 2.45 - 3.30 గం.లు: హాల్ నంబర్-5లో 'వృద్ధికి ద్వారం వాణిజ్యం, పెట్టుబడులు అవసరం' అనే అంశంపై జరిగే ప్లీనరీలో యూనెస్కాప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్మియా సల్సియా అలిస్జహ్బానా, మయన్మార్ వాణిజ్యశాఖ ఉపమంత్రి మిన్‌మిన్, కాంబోడియా వాణిజ్యశాఖ ఉపమంత్రి వినిన్‌మిన్, ఇండోనేషియా అధ్యక్షుడు టెట్సుయావాటానాబే పాల్గొంటారు. హాల్‌నంబర్-1, 4లో 'ఆంధ్రప్రదేశ్-రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష, డ్రోన్ల రంగాల్లో వ్యూహాత్మక కేంద్రంగా అభివృద్ధి, ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు సాగే ప్రయాణం' అనే అంశంపై మంత్రి టీజీ భరత్, ఇస్రో సలహాదారు డాక్టర్ ఎస్.సోమనాథ్ పాల్గొంటారు. హాల్‌నంబర్-3, 4లో 'వికసిత్ భారత్ కోసం ఏఐ, జినోమిక్స్ వినియోగం' అనే అంశంపై డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనోమ్ గెబ్రెయేషస్ వర్చువల్‌గా పాల్గొంటారు.

మధ్యాహ్నం 3.45 - 4.30 గం.లు: హాల్ నంబర్-5లో 'బహుపక్షీయతను బలపరిచే చర్చ: నమ్మకం, భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధి' అనే అంశంపై సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ ప్రసంగిస్తారు.

సాయంత్రం 4.45 - 5.30 గం.లు : హాల్ నంబర్-2, 4లో కంట్రీసెషన్ జరుగుతుంది. హాల్‌నంబర్1లో 'ప్రపంచ మార్పుల మధ్య ఆవిష్కరణ, అధునాతన పదార్థాలు, సెమీ కండక్టర్లు, కీలక ఖనిజాల్లో అవకాశాలు' అనే అంశంపై వెనెజువెలా గనుల మంత్రి హెక్టార్ జోస్ సిల్వాహెర్నాండెజ్, మొజాంబిక్ ట్రేడ్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనియో గ్రిస్పోస్ పాల్గొని ప్రసంగిస్తారు.

సాయంత్రం 6.45 - 7.30 గం.లు : హాల్ నంబర్-5లో 'చర్చ సంభాషణగా మారేచోటు: భారతదేశంలోని టైర్-2 నగరాల్లో ఐటీ, జీసీసీ అవకాశాలు' అనే అంశంపై ఐటీ మంత్రి లోకేశ్ అధ్యక్షతన ప్లీనరీ జరుగుతుంది. హాల్ నంబర్-2,4లో 'బహుళ ధ్రువ ప్రపంచంలో ఆర్థిక ప్రయోజనాలను భద్రపరచడం' అనే అంశంపై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక ప్రసంగం చేస్తారు. హాల్ నంబర్-3,4లో 'సింగపూర్, ఆంధ్రప్రదేశ్: నేటి సవాళ్లను ఎదుర్కొంటూ రేపటి అవకాశాలను అన్వేషిస్తూ...' అనే అంశంపై జరిగే ప్లీనరీలో సింగపూర్ పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులు పాల్గొంటారు. కాగా, తొలిరోజు సదస్సు ముగిసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి హోటల్ రాడిసన్ బ్లూ హోటల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

దువ్వాడ సెక్టర్-1లో పోలీస్ చెక్‌పోస్టు

కూర్మన్నపాలెం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 14, 15 తేదీల్లో నగరంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్యుల సదస్సు 2025 సందర్భంగా సీపీ ఆదేశాల మేరకు దువ్వాడ సెక్టార్-1 వద్ద 24 గంటలు బోర్డర్ చెక్ పోస్టును ఏర్పాటు చేశామని దువ్వాడ సీఐ కె.మల్లేశ్వరరావు తెలిపారు. ఆ రహదారిలో రాకపోకలు సాగించే అన్ని వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.

'వినూత్న ఆలోచనలతో ఉత్తమ భవిష్యత్తు'



విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):తరగతి గదిలో వినూత్న ఆలోచనతోనే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని స్టీల్‌ప్లాంట్ శృష్టి స్కూల్ ఫౌండర్ పి.సుశీలరాణి అన్నారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహ పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉండాలని పేర్కొన్నారు. పిల్లల నడవడికప తల్లిదండ్రులు కూడా నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఈడీ మేఘన, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ కిరణ్ పాల్గొన్నారు.

'బ్యాగ్ అందజేసిన పోలీసులకు కృతజ్ఞతలు'

మల్కాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లాకు చెందిన గుల్ల భాస్కరరావు అనే వ్యక్తి గురువారం రైల్వేస్టేషన్‌కు వెళ్తూ విలువైన పత్రాలు, పాస్‌పోర్టు, ఖరీదైన సామాన్లు ఉన్న బ్యాగ్‌ను కోరమాండల్ కంపెనీ వద్ద పోగొట్టుకున్నారు. అదే సమయంలో ఆ మార్గంలో వెళుతున్న పలువురు యువకులు ఆ బ్యాగ్‌ను గుర్తించి మల్కాపురం పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సీఐ గొలగాని అపాపరావు కానిస్టేబుల్‌ను ఆ ప్రాంతానికి పంపించి ఆ బ్యాగ్‌ను తెప్పించారు. బ్యాగ్‌లో ఉన్న సమాచారం మేరకు భాస్కరరావును పిలిపించి బ్యాగ్‌ను అందజేశారు. బ్యాగ్ తీసుకుని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

పెందుర్తి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి మండల శాఖా గ్రంథాలయంలో 14 నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయాల వారోత్సవాలు నిర్వహించనున్నామని గ్రంథాలయాధికారి చంద్రకళ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె ఆధ్వర్యంలో కమిటీ, పాఠకులు సంయుక్తంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 14న బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలకు శ్రీకారం, 15న సాహిత్య సమ్మేళనం, 16న పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ, 17న బాలలకు చిత్రలేఖనం పోటీలు, 18 విద్యార్థులకు వ్యాసరచన, 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం, మహిళలు ముగ్గుల పోటీలు, 20న బహుమతి ప్రదానోత్సవం, నిర్వహిస్తామని తెలిపారు.

సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వర్ణోత్సవాలు

మల్కాపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతా సాధనలో సెయిం ట్ ఆన్స్ కళాశాల అగ్రభాగంలో ఉందని ప్రముఖ సామాజిక కార్యకర్త మేరీ సెల్లా నారయణ్ పేర్కొన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల స్వర్ణోత్సవాల బ్యానర్‌ను ఆమె గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సెయింట్స్ ఆన్స్ కళాశాల పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని వేల మంది మహిళలు నాయకులుగా, వివిధ రంగాల్లో నిపుణులుగా తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించగా, కళాశాల పూర్వ ప్రిన్సిపల్ సిస్టర్ బెల్సి, సిస్టర్ క్రిస్ట్, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రస్తుత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్ తదితరులు సమావేశంలో మాట్లాడారు. అనంతరం స్వర్ణోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్లాష్‌మాబ్‌ను నిర్వహించారు. ఈ నెల నుంచి 2026 ఆగస్టు వరకు స్వర్ణోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ

గోపాలపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తాపడిన ఘటనలో ముగ్గురు విద్యార్థులకు స్వల్పగాయాలయ్యాయి. స్థానిక పద్మనాభనగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువారం పాఠశాల ముగిసిన తరువాత ఆటోలో ఇళ్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను ఉడా కాలనీలోని ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

జనసైనికులు ప్రజలతో మమేకం కావాలి

» డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు

ఆటోనగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జనసైనికులే పార్టీకి రథ చక్రాలని, ప్రజల మధ్యే ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని జనసేన పీఏసీ సభ్యుడు, విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ కోనతాతారావు అన్నారు. 86వ వార్డు కూర్మన్నపాలెం జనసేన కార్యాలయంలో వార్డు అధ్యక్షుడు కాద శ్రీను అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్ద కాలంగా పార్టీ ఉన్నతికి వేలాదిమంది కార్యకర్తలు కష్ట ఫలితమే నేడు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. నాడు రిజిష్టర్ పార్టీగా ఉన్న జనసేన నేడు రికగ్నైజ్ పార్టీగా గుర్తింపు పొందడం శుభ శుచకమన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్ సిద్ధం కావాలన్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకుల సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే క్రియాశీలక కమిటీ వేస్తామన్నారు. వార్డులోని సమస్యలను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. కూటమి నాయకులు, క్యాడర్‌తో సమన్వయంతో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు కాద శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

పెదగంట్యాడ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 76వ వార్డు శ్రీకృష్ణానగర్‌లో నూతనంగా కమ్యూనిటీ హాలు నిర్మాణానికి, స్వతంత్ర నగర్‌లో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీహాలు ఆధునీకరణకు రూ.20 లక్షల నిధులతో టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'విజ్ఞాన్' అధ్యాపకురాలికి ప్రతిభా పురస్కారం

అగనంపూడి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రథమ్ సంస్థ రెండేళ్లకు ఒకసారి ఇచ్చే ప్రతిభా పురస్కారానికి విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురలు గోకాడ మణికంఠ శ్రావణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం సంస్థ ప్రతినిధులు ఆమెకు అవార్డును అందజేశారు. తమ కళాశాల అధ్యాపకురాలి కృషిని గుర్తించి అవార్డును అందించడం పట్ల ప్రిన్సిపాల్ అరుంధతి సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

పెదగంట్యాడ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 76వ వార్డు రామచంద్రానగర్ కాలనీకి చెందిన కె.శివగణేష్ కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున పని స్థలంలోనే ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అతను చాలా కాలంగా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా వైద్య ఖర్చులు, బాధిత కుటుంబం ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ2.74 లక్షలు మంజూరయ్యాయి. ఈ ఫండ్‌కు సంబంధించిన చెక్కును జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సాయి హెల్పింగ్ హ్యాండ్స్‌కు రూ.50 వేలు వితరణ

పెందుర్తి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పెందుర్తిలో ఉన్న సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అంబులెన్స్ నిర్వహణకు స్థానిక కాస్మోస్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ మేరకు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి శ్రీనుకు ఈ మొత్తాన్ని విద్యార్థులు గురువారం అందజేశారు.

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనారసింహునికి ఆర్జిత సేవల్లో భాగంగా స్వర్ణ పుష్పార్చన గురువారం వైభ వంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ తో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సమర్పించారు.అనంతరం నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒక్కొక్క పసిడి సంపెంగతో పూజ చేశారు. మంత్రపుష్పం, కర్పూరనీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.తరువాత అదే వేదికపై స్వామివారికి ఆర్జిత నిత్య కల్యాణం నిర్వహించారు.

నేటి నుంచి సదరం స్లాట్స్ బుకింగ్

భీమునిపట్నం (రూరల్), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 16 సచివాలయాలతో పాటు జోనల్ కార్యాలయం పరిధిలోని 15 సచివాలయాల్లోనూ శుక్రవారం నుంచి సదరం స్లాట్స్ కేటాయించ నున్నారు. వైద్య పరీక్షల ద్వారా సర్టిఫికెట్లు పొందాలనుకునే వారు సమీపంలోని సచివాలయాలను సంప్రతించి స్లాట్స్ బుక్ చేసుకోవాల్సి ఉంది. స్లాట్స్‌లో వైద్య పరీక్షలు చేసే ఆస్పత్రి, తేదీని నిర్ణయిస్తారు.


ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో పెట్టుబడిదారుల సదస్సు జరగనున్న ప్రదేశం

సదస్సుకు సన్నద్ధం

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల వేదికగా శుక్ర, శనివారాల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు సర్వం సిద్ధమయింది. వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్నారు. సదస్సు నేపథ్యంలో నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయగా, వేదిక, ప్లీనరీల ఏర్పాటుకు భారీ ఏర్పాట్లు చేశారు. కాగా నగరంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం రోజంతా బిజీగా గడిపారు. పలు దేశాలకు చెందిన పారిశ్రామివేత్తలతో ఒప్పందాలు చేసుకున్నారు. మరోవైపు ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ ఎండాడ సమీపంలో పలు ఐటీ కంపెనీలకు శంకుస్థాపనలు చేశారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి


సదస్సులో ఏర్పాటు చేసిన రోబోటిక్ యంత్రం



సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్


ప్రాంగణంలో ముఖ్యమంత్రి, డెలిగేట్స్‌కు కేటాయించిన చాంబర్లు


ముఖ్యమంత్రి చంద్రబాబుకు కేటాయించిన ప్రత్యేక గది


ఎండాడలో ఐటీ కంపెనీల మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి లోకేశ్



వివిధ దేశాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



సదస్సు ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద రద్దీ


రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను పరిశీలిస్తున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి


ఐటీ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ గ్రూప్ ఫొటో

ఐటీ ఉద్యోగులు, అభిమానులతో మంత్రి లోకేశ్ సెల్ఫీ



విదేశీ ప్రతినిధులతో కిటకిటలాడిన విమానాశ్రయం



విమానాశ్రయంలో విదేశీ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న అధికారులు

గోపాలపట్నం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నగరంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య పెట్టుబడిదారుల సదస్సు- 25లో పెట్టుబడులు పెట్టేందుకు గాను వివిధ దేశాల నుంచి వస్తున్న విదేశీ సంస్థల ప్రతినిధులతో గురువారం విశాఖ విమానాశ్రయం కిటకిటలాడింది. ఢిల్లీ, హైదరాబాద్ నుంచి వచ్చే విమానాల్లో పలువురు విదేశీ సంస్థల ప్రతినిధులు నగరానికి చేరుకున్నారు. వారికి అధికారులు స్వాగతం పలి కి, ప్రత్యేక వాహనాల్లో నగరంలోని పలు హోటళ్లకు తరలించారు.

నేటి నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్ల జాతీయ సదస్సు

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): భారతదేశ విద్యా, సామాజిక న్యాయ రంగంలో చారిత్రక మైలురాయిగా నిలుస్తూ దేశ వ్యాప్తంగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న మొట్టమొదటి జాతీయ సదస్సు శుక్ర, శనివారాల్లో ఏయూ ప్రాంగణంలోని ఐఐఎం భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు చైర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం విశాఖపట్నం)లోని డాక్టర్ అంబేడ్కర్ చైర్ సహకారంతో రెండు రోజులపాటు సదస్సు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

మంత్రి లోకేశ్‌కు సాదర స్వాగతం


కార్యకర్తలకు అభివాదం చేస్తున్న మంత్రి లోకేశ్

గోపాలపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనడానికి విచ్చేసిన ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్‌కు గురువారం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మధ్యాహ్నం 1.15 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో లోకేశ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో నగరానికి వెళ్లారు. కాగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గురువారం సాయంత్రం నగరానికి చేరుకున్నారు. పార్టీ నేతలు స్వాగతం పలికారు.

పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలి


బీచ్‌లో పనులు పరిశీలిస్తున్న మేయర్

విశాఖపట్నం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సీఐఐ సదస్సుకు దేశ,విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నందున బీచ్‌రోడ్డులో పారిశుధ్య నిర్వహణ పక్కాగా జరగాలని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. సీఐఐ సదస్సు పనులను పర్యవేక్షించే క్రమంలో బీచ్‌రోడ్డులో పారిశుధ్యాన్ని గురువారం ఆయన పరిశీలించారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BOYIDAPU DURGA VENKATA SATYA NARAYANA (Old Name) S/o. Boyidapu Venkata Ramana, R/o : 03-74, Pallapu Street, Santhabyla, Munagapaka, Anakapalli. Change my name from BOYIDAPU DURGA VENKATA SATYA NARAYANA (Old Name) to BOIDAPU DURGA VENKATA SATYANARAYANA (New Name) hence forth I am being called as BOIDAPU DURGA VENKATA SATYANARAYANA (New Name) S/o. BOIDAPU VENKATA RAMANA for all purposes.

AJV_264112

CHANGE OF NAME

I, KOKA LAXMI RAM KUMAR, S/o. Koka Venkata Reddy (Late), residing at D.No.15-7-6A, Beri Chavidi Street, Near Sivalayam Veedhi, Vizianagaram-5350002, AP. In my Passport (bearing No.N4979234) my name was wrongly entered as KOKA LAKSHMI RAM KUMAR instead KOKA LAXMI RAM KUMAR. I submit that the above both names KOKA LAKSHMI RAM KUMAR and KOKA LAXMI RAM KUMAR is one and belongs to me only. Henceforth I am being called as KOKA LAXMI RAM KUMAR for all purpose.

GUEST HOUSE

» A/C గెస్ట్ హౌస్, గంటల చొప్పున కూడా రూమ్స్ అద్దెకు ఇవ్వబడును. పెదవాల్తేర్, విశాఖపట్నం. సంప్రదించు ఫోన్ నెంబర్స్ : 98664 91739.

AJV_ 242050

WANTED

» మునగపాక శ్రీ చక్రపైయాన్ బ్రిక్స్ కంపెనీలో నందు వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత Degree. జీతం-15,000/-

Contact : 99082 88899

AJV_242148

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి